# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 23 | శుక్రవారం 24-01-2025 | పేజీలు : 12 | వెల-6




## లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు



**లోకేశ్‌కు తల్లి భువనేశ్వరి, అర్థాంగి బ్రాహ్మణి పుట్టినరోజు శుభాకాంక్షలు**



నేడు మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు

ఈ ఏడాది కూడా విజయం, అంతులేని ఆనందంతో నిండి ఉండాలని

భువనేశ్వరి ట్వీట్

'హ్యాపీ బర్త్‌డే లవ్ ఆఫ్ మై లైఫ్'

అంటూ బ్రాహ్మణి పోస్ట్

ఏపీ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టులు పెట్టారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. మన రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పెట్టుబడుల కోసం దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొంటున్న నీకు నా ఆశీస్సులు ఉంటాయి. ఈ ఏడాది కూడా నీకు విజయం, అంతులేని ఆనందంతో నిండి ఉండాలని కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ నానా!" అని భువనేశ్వరి ట్వీట్ చేశారు. "నాపై మీ ప్రేమ, అంకితభావానికి కృతజ్ఞురాలిని. మీరు చేసే ప్రతి పనికి నేను చాలా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఈ రోజు మీరు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో మన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు. ఈ సంవత్సరం కూడా మీకు అదృష్టంగా ఉండాలని కోరుకుంటున్నాను. హ్యాపీ బర్త్‌డే లవ్ ఆఫ్ మై లైఫ్" అని బ్రాహ్మణి పోస్ట్ చేశారు.


లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులు

లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మొగాస్టార్




## సింగపూర్ కాన్సుల్ జనరల్‌తో డిప్యూటీ సీఎం పవన్

పవన్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన సింగపూర్ దౌత్యాధికారులు

పవన్ తో మర్యాదపూర్వక భేటీ

ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతంగా దిశగా సమావేశం

2లో

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సింగపూర్ దౌత్యాధికారులతో సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, సింగపూర్ కాన్సుల్ వైష?వి వాసుదేవన్ ఇవాళ ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. పవన్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.

సింగపూర్ బ్యూరో పల్లె వెలుగు






## తెలంగాణలో రూ.60,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్న అమెజాన్

దావోస్ వేదికగా జరిగిన ఒప్పందం

రాష్ట్రంలో డేటా సెంటర్లను విస్తరించేందుకు భారీ పెట్టుబడి

అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్‌తో సీఎం భేటీ

తెలంగాణలో రూ.60 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు అమెజాన్, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. దావోస్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమెజాన్ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది. రూ.750 కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఇన్ఫోసిస్ తెలిపింది. దీంతో కొత్తగా 17 వేల ఉద్యోగాలు రానున్నాయని అధికారులు తెలిపారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన..




ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

నాలుగు రోజుల పాటు వరుస సమావేశాల, సదస్సులతో బిజీ

వివిధ దిగ్గజ సంస్థలకు ఆహ్వానం

నేడు కూడా దావోస్ లో ఉండనున్న నారా లోకేశ్

2లో

దావోస్ ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించిన నిమ్మల రామానాయుడు

నిర్వాసితుల ఖాతాల్లోకి వెయ్యి కోట్లు జమ చేశామని వెల్లడి

మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న మంత్రి

2లో







## ఫీల్డ్ అసిస్టెంటా.. మజాక..

ఉపాధి పనులకు రాని 42 మంది కూలీలు..

పనులకు వచ్చినట్టు రికార్డులలో లెక్క..

గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న తంతు..

గత నాలుగేళ్లకు కలిపి ఫీల్డ్ అసిస్టెంట్ జేబులోకి అక్షరాల రూ. 7,85,047.36

స్పందన లో పిర్యాదు చేసిన గ్రామస్తులు..

విచారణ కు ఆదేశించిన జిల్లా కలెక్టర్..

విచారణకు వచ్చిన అధికారులు..

తూతు మంత్రంగా విచారణ చేశారంటున్న ఫిర్యాదు దారులు ..

ఫిర్యాదుదారులను నోరు మెదపకుండా చేసిన పోలీసులు..

పట్టించుకోని జిల్లా స్థాయి అధికారులు..

నంద్యాల జనవరి 23 పల్లె వెలుగు

2లో



## హైదరాబాదులో కిడ్నీ రాకెట్ కలకలం...

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫైర్




అలకనంద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

అక్రమ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు

సూమోటోగా స్వీకరించి విచారణ చేస్తామన్న

మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మహేశ్ కుమార్

బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటన

2లో

# ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన..

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఏపీ బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. దావోస్ పర్యటన ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు బ ృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేశ్ మరో రోజు అదనంగా దావోస్ లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్న లోకేశ్.... రేపు తిరుగుప్రయాణం అవుతారు..

**పర్యటన మొదటి రోజు...**

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మ ృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్త ృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మ ృధుల్ కుమార్‌కు చెప్పారు.

**పర్యటన రెండవ రోజు...**

పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. స్వరా?ంధ్ర %--% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (%+ూజ%) ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి క ృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో చెప్పారు.

**పర్యటన మూడవ రోజు...**

గూగుల్ క్లౌడ్: సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు.

**పెట్రోనాస్:** మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు.

**పెప్సీకో:** ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోూతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు.

**బహ్రెయిన్ ప్రతినిధులు:** బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

**బిల్‌గేట్స్‌తో భేటీ** ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు.

**హిందుస్థాన్ యూనిలీవర్:** ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

**సెన్మట్:** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ - స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

డీపీ వరల్డ్: ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష‘త్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ఈ మేరకు చర్చలు జరిపారు. కాకినాడ, క ృష?పట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు.

**పర్యటన నాలుగవ రోజు** తిరుగు ప్రయాణం వేళ కూడా చంద్రబాబు వరుస బేటీలు నిర్వహించారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివ ృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్-చైర్మన్ ఆండ్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చించారు.

## జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 లక్షలకు పైగా దరఖాస్తులు




## సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్



ఈ భేటీపై సింగపూర్ దౌత్య కార్యాలయం కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. విజయవాడలో ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని వెల్లడించింది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ సమావేశం జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ పేర్కొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందరరేగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టరు పని చేస్తుందని... మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వెయ్యి కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. 2027 డిసెంబర్ నాటకి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంటా.... మజాకా..

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో కూలీ పనులు లేని కూలీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తూ వారికి అండగా నిలుస్తుంది అయితే కొందరు అవినీతి అధికారుల వలన ఈ పథకం అబాస్ పాలు అవుతుంది. గ్రామీణ స్థాయిలో ఉపాధి కూలీలు కల్పించే ఒక ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన అవినీతి తెలిస్తే అందరూ షాక్ కావాల్సిందే.

వివరాలకు వెళ్తే నంద్యాల జిల్లా నంద్యాల మండలం కానాల మేజర్ గ్రామపంచాయతీకి గత కొన్ని సంవత్సరాల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్రప్ప కొనసాగుతున్నారు. సంవత్సరాలుగా నిజాయితీగా పనిచేసిన గుర్రప్ప గత నాలుగు సంవత్సరాల నుంచి అవినీతికి పాల్పడడం మొదలుపెట్టారు. ఇది గమనించిన గ్రామస్తులు స్థానిక మండల స్థాయి అధికారులకు తెలియపరచినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో ప్రజా ఫిర్యాదుల వేదిక లో జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఎన్ఆర్జిఎస్ అధికారులను పిలిచి వీటిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆదేశాలు జారి చేశారు.

**తూతు మంత్రంగా విచారణ..**

గ్రామం లో ఉపాధి పనులకు హాజరు కాని 42 మంది కూలీలు గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధి పనులు చేసినట్టుగా రికార్డులో నమోదు, వారి అకౌంట్లో రూ. 7,85,076.46 జమ అయినట్లు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ పై సోమవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై విచారణ అధికారిగా వచ్చిన ఏపీడి బాలాజీ నాయక్, ఏపీఓ శ్రీ కళా రెడ్డి లు తూతు మంత్రంగా విచారణ జరుగుతున్నారని కొందరు గ్రామస్తులు అధికారులను నిలదీయడంతో వారు సమాధానం చెప్పుకోలేక నోళ్లు నమలారు . అధికారులను నిలదీసే ప్రజలు, కూలీల సంఖ్య అధికం కావడంతో దిక్కుతోచక నంద్యాల తాలూకా పోలీసులకు సమాచారం అందజేశారు.



**రంగంలోకి పోలీసులు..**

ఎన్ ఆర్ జి ఎస్ అధికారుల సమాచారం మేరకు నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, నలుగురు కానిస్టేబుళ్లు విచారణ జరుగుతున్న కానాల గ్రామ సమీపంలోని సచివాలయం వద్దకు వెళ్లారు. విచారణ అధికారులను నిలదీస్తున్న ఫిర్యాదు దారులను వారు చెదరగొట్టారు. దీంతో అ సచివాలయం వద్ద కొంచెం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఏపీడి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల వేదికకు వచ్చిన అర్జీని అందరి ముందు చదివి వినిపించి త్వరలో పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

**విచారణ చేయకుండా వెళ్లడం ఏంటి..**



ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో అన్ని వివరాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ విచారణకు వచ్చిన అధికారులు విచారణ చేయకుండా పోలీసులను ని ఏర్పాటు చేయడం బాధాకరమని కొందరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ సమస్యలను అధికారులు పట్టించుకోకుండా పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడం ఇది మొదటిసారి కాదని, వారు గతంలో కూడా ఇలాగనే చాలాసార్లు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని వారు చెబుతున్నారు.

**గతంలోనూ అనేక ఆరోపణలు.**

కానాల గ్రామ ఫీల్ అసిస్టెంట్ గుర్రప్పపై గతంలోను అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామస్తులు, కూలీలు ఫిర్యాదు చేయడం విచారణకు వచ్చిన అధికారులకు చేయి దులపడం ఈ ఫీల్డ్ అసిస్టెంట్ కి చేతిలో పెట్టిన విద్యే నని గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకోవడం విశేషం. ఇప్పటికైనా మండల, డివిజన్ స్థాయి అధికారులు కాకుండా జిల్లా అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్, అతనికి సహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**పట్టించుకోని ఉన్నతాధికారులు..**

కానాల గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రత్యేక సిబ్బంది ద్వారా విచారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామీణ స్థాయిలో అవినీతి జరుగుతున్న విషయాలు జిల్లా స్థాయి అధికారులకు కొందరు అవినీతి అధికారుల వలన పూర్తిస్థాయి సమాచారం అందడం లేదని గ్రామస్తులు కోరుతున్నారు.




## హైదరాబాదులో కిడ్నీ రాకెట్ కలకలం... తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫైర్

హైదరాబాద్ సరూర్‌నగర్ డివిజన్ లోని అలకనంద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని పోలీసులు బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. కిడ్నీ దాతలతో పాటు ఇద్దరు రోగులను పోలీసులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ అక్రమ కిడ్నీ మార్పిడి రాకెట్ వ్యవహారంపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకునేందుకు సమాయత్తం అయింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ చేయనున్నట్లు మెడికల్ కౌన్సిల్ ప్రకటించింది. అనధికారికంగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసిన అలకనంద ఆసుపత్రి వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) చైర్మన్ డాక్టర్ మహేశ్ కుమార్ ఫైర్ అయ్యారు. మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ స్పందిస్తూ.. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కి న్యాయస్థానాన్ని పోలి ఉండే అధికారాలు ఉన్నాయన్నారు. అక్రమ కిడ్నీ మార్పిడి కుంభకోణంలో ఉన్న వైద్యులపై ప్రభుత్వ, పోలీస్ సహకారంతో ఎథికల్, మాల్ ప్రాక్టీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ జరుపుతామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేశ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి చేయడం, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, నకిలీ వైద్యులను ప్రోత్సహించడం చట్ట విరుద్ధమైన చర్యలన్నారు. అందుకు బాధ్యులు అయిన వైద్యులను అవసరం అయితే శాశ్వతంగా మెడికల్ కౌన్సిల్ నుంచి తొలగిస్తామని తెలిపారు.

## రాహుల్ గాంధీకి అస్వస్థత

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. రేపు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

# మా ఘంటసాల మాష్టారు - ఎన్.టి.రామారావు...

మా అనే అక్షరంలో ఎంత ఆప్యాయత ఎంత సన్నిహితత్వం,ఎంత ప్రేమాదరణలు యిమిడి వున్నాయో చెప్పలేం.అందుకే ఘంటసాల గారిని గురించి చెప్పినా,మాట్లాడినా మా ఘంటసాల అనటం పరిపాటైపోయింది.మాస్టారూ..! అని పిలవటం మొదటి నుంచీ నాకలవపటైపోయింది.

అనేక చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన ఒక మేధావి,


అనేక వేల పాటలు చిత్రాలలో పాడిన అపరతుంబురుడు,

అనేక వందల పాటకచ్చేరీలు చేసి శ్రోతలనానంద పరవశుల జేసిన మధుర గాయకుడు,

ఈ విధంగా ఆయనలోని ఘనతను కీర్తించి ఆయనకొక విశిష్టస్థానాన్ని ప్రజానీకం ఏనాడో యిచ్చింది.

నేను చెప్పేది ఘంటసాల గారు ఏ విధంగా నా హృదయంలో చెరగని ముద్ర వేశారు..! ఏ విధంగా నన్నత్యంతాప్తునిగా చేసుకున్నారు అని,ఘంటసాల గారిలోని ఉత్తమ సంస్కారానికి, మానవత్వానికి,విచక్షణా పరిజ్ఞానానికి,సహృదయతకు నేనెప్పుడూ పరవశుణ?వుతూ వుంటాను.

శిశుర్వేత్తి పశుర్వేత్రి! అన్న శ్లోకప్రమాణానికి ఆయన సంగీతమే గీటురాయి ఒక్క వ్యక్తి రాత్రింబగళ్ళు శ్రమిస్తూ,రెండున్నద దశాబ్దాలు తన కంఠ మాధుర్యంతో,కోట్లాది ప్రజలన్ను నానందపరుస్తూ, అనేకమంది నిర్మాతలకు,కళాకారులకు అశేష ప్రజానీకానికి,అత్యంతాత్మీయులుగా ఒక విశిష్టస్థానాన్ని నిల్పుకోగల్గటం,ఎంత గొప్ప విషయం ఎంత గర్వకారణం!.ఆంధ్ర జాతికే కాదు,భారత జాతికే గర్వకారణంయిది.భావి కళాకారులకు,ఘంటసాల గారి నిర్విరామ కళాకృషి,అకుంఠిత దీక్ష ఒక అమూల్య గుణపాఠం. సంగీత విద్వాంసుల మెప్పు,పరిశ్రమలోని గుర్తింపు,ప్రభుత్వ రంగంలో ప్రశంసలు,ప్రజల నివాళులు,రసతన్మయులైన శ్రోతల నీరాజనాలు యివన్నీ వ్యక్తిని ఉన్నత పధాలకు తీసుకొనిపోయి, ఉక్కిరి బిక్కిరి చేసి ఒక అత్యున్నత స్థాయిలో నిలబెట్టాయి.కాని,పీడిత ప్రజానీకానికి,సమస్యలకు లోనై సతమతమైపోయే మానవాళికి,దేశానికి సంఘానికి నా విద్యుక్తధర్మం! ఏమిటి?.అనే ఆత్మ పరీక్ష ప్రశ్న వేసుకొని,ఆచరణలో పెట్టే జీవితాలెన్ని వుంటాయి ?.అందుకే యీనాడు చేతులు మ్లెడ్చి, గర్వంతో మా ఘంటసాల మేష్టార్ని ప్రశంసిస్తున్నాను. ఆయన ప్రజా గాయకుడు,దేశ సేవకుడు సాంఘికసేవా తత్పరతతో దేశంకోసం,ప్రజల కోసం, నేను నడుంకట్టినప్పుడు,నాతోపాటు సహకరించి,నా ప్రతికార్య ప్రణాళికలోనూ ముందుగా నిలబడేవారు. పాకిస్తానీ దురాక్రమణ సమయంలో,చైనా ముష్కర దేశాక్రమణ సందరరేలో,పోలీసు కుటుంబ సంక్షేమనిధి ప్రయత్నంలో,తుఫాన్ బాధితుల సహాయార్ధం సాగిన జైత్రయాత్రలో,ఒకటేమిటి? నేను తలబెట్టిన ప్రతి సాంఘిక సేవా కార్యక్రమానికి,నేనున్నాను..అంటూ ప్రప్రథమంగా వచ్చేవారు ఘంటసాల గారు. కార్యదీక్ష,క్రమశిక్షణ,మా యన్టీఆర్ బృందం అనే భావన వారిలో సదా ప్రసూటేమౌతూ వుండేవి.దేశం కోసం,ప్రజలకోసం, సంఘంకోసం,మన కళను అంకితం చేయాలి అనే నా ధ్యేయాన్ని,ఆశయాన్ని పూర్తిగా అర్థం జేసుకున్న



మహావ్యక్తి ఘంటసాల గారు.అదే ఆయనలోని పారమార్థిక చింత. ఇరవై అయిదు సంవత్సరాలే గాదు,మరొక యిరవై అయిదు సంవత్సరాలు ఆయన తన గంభీర కంఠంతో అపూర్వ గానలహరితో ప్రజకు,సమాజానికి,దేశానికి సేవ చెయ్యాలని హృదయపూర్వకంగా వాంఛిస్తున్నాను. తన పేరు పెట్టుకుని,కీర్తి ప్రతిష‘ల నార్జించే మా వేంకటేశ్వరరావు గార్ని ఆ ఏడుకొండల స్వామి,ఆయురారోగ్యైశ్వర్యాలతో అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాను. ఘంటసాల సినీ జీవిత రజతోత్సం సంచిక 1970 నుండి తారక రామారావు విజ్ఞానకళాక్షేత్రం

# ఉన్నత విద్య కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి నారా లోకేష్







**నారాలోకేష్ జన్మదినము పురష్కరించుకొని 10లక్షల విలువ చేసే పేద విద్యార్థులకు పంపిణి కేక్ కట్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన**

**అభివృద్ధి కి అధిక నిధులు కేటాయించింది కూటమి ప్రభుత్వమే**

**కర్నూలు జిల్లాలో పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాము**

**గౌరు చరితా రెడ్డి,బొగ్గుల దస్తగిరి,గిత్తా జయసూర్య**

కర్నూలు పల్లె వెలుగు ..విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ,చదువుకున్న ప్రతి యువతీ యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చాలా గొప్పదిని పాణ్యం,కోడుమూరు,నందికొట్కూరు %మీూా% లు శ్రీమతి గౌరు చరితా రెడ్డి,బొగ్గుల దస్తగిరి,గిత్త జయ సూర్య అన్నారు.గురువారం నాడు రాయలసీమ యూనివర్సిటీ లో లోకేష్ జన్మదినము సందర్భంగా యూనివర్సిటీ పేద విద్యార్థులకు 10లక్షల విలువ చేసే %దీశీశీనం% ను దాత స్పెక్ట్రమ్ పబ్లికేషన్ అధినేత సూరినేని మోహన్ నాయుడు అందించిన బుక్స్ ను పేద విద్యార్థులకు పాణ్యం %మీూా% గౌరు చరిత్తమ్మ,కోడుమూరు %మీూా% బొగ్గుల దస్తగిరి,నందికొట్కూరు %మీూా% జయసూర్య రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య %చీఖ% నాయక్ లు పంపిణి చేశారు.అనంతరం మొక్కలను నాటి కేక్ కట్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆచార్య %చీఖ% నాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం బాగా కృషి చేస్తుంది అని అన్నారు. పేద విద్యార్థుల కోసం దాతలు ముందుకు వచ్చి %ఎశీశీనం% పంపిణి చేయడం మంచి పరిణామం అన్నారు.అనంతరం %మీూా% లు గౌరు చరితా రెడ్డి,బొగ్గుల దస్తగిరి,గిత్తా జయసూర్యలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమ యూనివర్సిటీకి యూనివర్సిటీ కి 48కోట్ల రూపాయలు విడుదల చేసి యూనివర్సిటీ లో లైబ్రరీ,లైఫ్ సైన్స్ బిల్డింగ్స్,ఇంజనీరింగ్ కళాశాల మరియు భవనాలు కట్టాము అని అదేవిధంగా కర్నూలు జిల్లాలో ఉర్దూ యూనివర్సిటీ,క్లస్టర్ యూనివర్సిటీ,ఎయిర్పోర్ట్,జయరాజ్ ఇస్పాట్ స్టీల్ ఫ్యాక్టరీ,ప్రపంచంలోనే అతి పెద్ద సోలార్ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో లో చంద్రబాబు నాయుడు ,లోకేష్ తీసుకోని వచ్చి స్థానిక యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారు అన్నారు



రానున్న రోజుల్లో ఓర్వకల్ లో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం కోసం 1700కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాము అని అదేవిధంగా 1200ఎకరాల్లో ఎలక్ట్రికల్ వెహికల్ తయారీ పరిశ్రమ అదేవిదంగా సెమీ కండక్టరీ లు నిర్మిస్తున్నాము అని ఓర్వకల్ భారతదేశం లో నే అతి పెద్ద ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం జరిగుతుంది అని దీనితో చదువుకున్న ప్రతి యువతీ,యువకులకు స్థానికంగా నే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.అదేవిధంగా రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి కోసం రానున్న బడ్జెట్ లో అధిక నిధులు వచ్చేలా చేస్తామని,యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.పేద విద్యార్థులకు 10లక్షల %ఎశీశీనం% ఉచితంగా ఇచ్చిన దాత మోహన్ నాయుడు ని %మీూా% లు అభినందించారు.ఈ కార్యక్రమం లో రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల %జీూజ% చైర్మన్ శ్రీరాములు,నవ్యంధ్రప్రదేశ్ విద్యార్థి %జీూజ% అధ్యక్షులు అయ్యస్వామి,%=ఖ చీూ% కోర్డినేటర్ నాగరాజు,నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు నారాయణ,నాగరాజు,హుస్సేన్,వెంకటస్వామి లైబ్రరిన్ నాగభూషణం,%=ఖ% ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్ రెడ్డి,తెలుగు శ్రీనివాసులు,యూనివర్సిటీ విద్యార్థి నేత నాగరాజు ప్రశాంత్,దివాకర్ నరసింహ రాజు,రాజన్న,జయన్న తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**-జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**

నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు ):భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జిల్లా కార్యాలయంలో జరుపుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ 1887 జనవరి 23న కటక్ లో ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగం విడిచిపెట్టి దేశ స్వతంత్రం కోసం కథనరంగంలోకి దూకిన ధైర్యశాలి. ఆ మహనీయుని గురించి చెప్పాలంటే బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి సైనిక శక్తి సాధ్యమవుతుందని ఇండియన్ నేషనల్ ఆర్మీ ని స్థాపించాడు, ఎంతోమంది యువకులను స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనటం చేశాడు.నేతాజీ ఒకటే మాట దేశం కోసం చెప్పడం జరిగింది. మీరు మీ రక్తాన్ని ఇవ్వండి బి నేను మీకు స్వాతంత్రం ఇస్తాను అని ధైర్యంగా దేశ ప్రజలకు చెప్పడం జరిగింది ఈ జయంతి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు కసెట్టి చంద్రశేఖర్. ఒకటో పట్టణ అధ్యక్షుడు ఇనుగురి రమేష్ బాబు. మూడవ పట్టణ అధ్యక్షుడు. లక్ష్మి రెడ్డి. ఉపేంద్ర నాథ్ రెడ్డి. గోస్పాడు మండల అధ్యక్షుడు. మధు గోపాల్. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రమల బాలముని. యూత్ నాయకుడు వంశీ గౌడ్. స్వామి రెడ్డి తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## కనువిప్పు కలిగించే ఓచిట్టికథ”



మంత్రాలయం జనవరి 23(మంత్రాలయం ప్రతినిధి పల్లె వెలుగు విజయుడు అనే రాజు తన కంటే తెలివైన వాళ్ళెవరైనా ఉంటారా?” అని తరచూ మంత్రిని ప్రశ్నిస్తూ ఉండేవాడు. మంత్రికేమో మొహమాటం! “కాదంటే ఆయనకు ఎక్కడ కోపం వస్తుందో” అని “మీకంటే తెలివైన వారు నాకు తెలిసి ఎవ్వరూ లేరు ప్రభూ అనేసేవాడు అయితే ఒక రోజున రాజుగారు నిండు దర్బారులో తన గురించి గొప్పలు చెప్పడం మొదలుపెట్టారు. ఊరికే ఉండక, మంత్రిగారిని కూడా మీరేమంటారు మంత్రిగారు అని అడగడం మొదలు పెట్టాడు.మంత్రిగారికి ఏమి అనాలో తోచలేదు. ‘ఎలాగైనా రాజు గారిని ఈ అలవాటు నుంచి బయటపడేట్లు చేయకపోతే సమస్యే’ అనుకున్నాడు ఆయన. మన రాజ్యపు పొలిమేరల్లో ఉన్న గోపాలపురంలో చాలామంది తెలివైనవారు ఉన్నారట ప్రభూ..! మీరు ఒకసారి కొంచెం సమయం తీసుకొని చూడండి– ఆ ఊరి జనాలకంటే మీరే తెలివైనవారు అని తేలిపోతే బాగుంటుంది. అలా మీ గొప్పతనం మరింత మందికి తెలుస్తుంది....అయినా వారెవరూ మీతెలివికి సరితూగరులెండి అని తప్పించుకున్నాడు మంత్రి. దాంతో రాజుగారికి ఉత్సాహం ఆగలేదు. ‘ఏంటి ఈ గోపాలపురం ఏంటి వీళ్ల తెలివి? చూసొస్తాను అని నేరుగా అక్కడికే బయలుదేరాడు. ఆయన గోపాలపురం చేరుకుంటుండగా ఊరి మొదట్లో ఉన్న గడ్డి భూముల్లో ఓ పశువుల కాపరి కనిపించాడు– ఆవుల్ని మేపుకుంటూ ముందు వీడిని ఓడిస్తాను నా తెలివి ముందు వీడు ఏపాటి?” అనుకుంటూ దగ్గరికి వెళ్లాడు రాజు. నేను నిన్ను మూడు ప్రశ్నలు అడుగుతాను. నీకు చేతనైతే జవాబు చెప్పు చూస్తాను అన్నాడు. పశువుల కాపరి రాజుకేసి వింతగా చూసి సరే అడగండి” అన్నాడు.సృష్టిలో అన్నిటికంటే వేగవంతమైనది ఏది అడిగాడు విజయుడు.

గాలి చెప్పాడు పశువుల కాపరి. అన్నింటికంటే ఉత్తమమైన జలం? “గంగాజలం”

అన్నింటిలోకి ఉన్నతమైన పాన్పు?

ఇంకేముంటుంది చందనపు కర్రతో చేసినదే

భలే భలే నా మనసులోనూ ఇవే జవాబులున్నాయి అన్నాడు విజయుడు అతడిని మెచ్చుకుంటూ.

ఆ మాటలకు హహహా అని ఎగతాళిగా, పగలబడి నవ్వాడు పశువుల కాపరి.

ఎందుకు అంత నవ్వుతున్నావు?” అడిగాడు విజయుడు చికాకుగా

తప్పుగా చెప్పిన జవాబుల్ని సరియైనవని మెచ్చుకుంటుంటేనూ అని మళ్ళీ నవ్వాడు పశువుల కాపరి.

మరి సరైన జవాబులేమిటో చెప్పు చూస్తాను” అన్నాడు విజయుడు పట్టుదలగా

సృష్టిలో అన్నికంటే వేగవంతమైనది మనసు. ఎడారుల్లో ఎండవేళన దొరికేదే ఉత్తమ జలం, ఉన్నతమైన పాన్పు అమ్మ ఒడి..అని చెప్పాడు పశువుల కాపరి. అవును నిజమే మనసూర్తిగా ఒప్పుకున్నాడు విజయుడు. ఇంకో సంగతి చెప్పనా అన్నాడు పశువుల కాపరి. నేను ఇంతకు ముందు చెప్పిన జవాబులూ సరైనవే, ఇవి కూడా సరైనవే ఏమంటే ఒక ప్రశ్నకు ఒకే జవాబు ఉండాలి అనుకోవటంలోనే అసలు తప్పు ఉంది. ఒక ప్రశ్నకు అనేక జవాబులు ఉండచ్చు ఒక రాజ్యంలో అనేకమంది తెలివైనవాళ్ళు ఉన్నట్లే విజయుడు నివ్వెరపోయాడు అవును గదా నేను ఇలా ఆలోచించనేలేదే ఒక రాజ్యంలో అనేకమంది తెలివైనవాళ్ళు ఉండచ్చు గదా, అందరిలోకీ తెలివైన వాళ్ళుఅంటూ అసలు ఎందుకుండాలి? అని ఆయన ఆశ్చర్యంలో మునిగాడు. పశువుల కాపరిని అభినందించాడు. అటుపైన ఆయన తన తెలివితేటల గురించి గొప్పలు చెప్పుకోవటం మానేశాడు అందరిలోనూ తెలివితేటల్ని గుర్తిస్తూ, కాల క్రమేణా మంచి రాజు అందరినీ ప్రోత్సహిస్తాడు అని పేరు తెచ్చుకున్నాడు.

చదివి చదివి కొంత చదువంగ చదువంగబి
చదువు చదివి యింక చదువు చదివి
చదువు మర్మములను చదువలేడయ్యెనుబి
విశ్వదాభిరామ వినురవేమ

భావం: ఎన్ని చదువులు చదివి, ఎన్ని విద్యలు నేర్చినా, ఆత్మతత్వము తెలియని మనిషి మూరు?డే కదా!

మనమందరం.. మరీ ముఖ్యంగా ఉపాధ్యాయులు.. ఖచ్చితంగా ఇందులోని సారాంశాన్ని అర్థం చేసుకుని మసలుకోవాలి.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు.

### టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

డోన్ పల్లె వెలుగు జనవరి 23 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినం సందరరేగా డోన్ పట్టణంలోని ఎమ్మెస్సార్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టిడిపి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి మరియు టిడిపి నాయకులు హాజరయ్యారు.



# శ్రీశైలం లో పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం





**శ్రీశైలం. జనవరి 23. పల్లె వెలుగు** శ్రీశైలం లో పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం స్వఛ్ శ్రీశైలంలో భాగంగా పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమము స్వఛసేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ క్షేత్రపరిధిలోని పలు ప్రాంతాలలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు స్వఛ్ శ్రీశైలం నిర్వహణలో భాగంగా గురువారం క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం నిర్వహించబడిందని కార్య నిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు తెలిపారు.ప్రతి గురువారం కూడా ఈ పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఘంటామఠ ప్రాంగణం, యాంఫీథియేటర్, టూరిస్ట్ బస్టాండ్, పాత ఫిల్టర్ బెడ్ ప్రాంగణం మొదలైన చోట్ల ఈ స్వఛసేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఆయా ప్రాంగణాలలో చెత్తా చెదారాలతో పాటు పిచ్చిమొక్కలను కూడా తొలగించబడ్డాయి.కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ స్వఛ శ్రీశైలం కార్యక్రమములో భాగంగా ప్రతి గురువారం కూడా ఈ స్వఛసేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. దేవస్థానం సిబ్బందితో పాటు శివసేవకులు కూడా ఈ సేవలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. క్షేత్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అందరు కూడా సహకరించాలన్నారు. స్థానికులందరు కూడా చెత్తాచెదారాలను నిర్దేశిత చెత్తబుట్టలలో మాత్రమే వేయాలన్నారు. అందరి సహాయ సహకారాల వలన క్షేత్రంలో పారిశుద్ధ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించే వీలుకలుగుతుందన్నారు. క్షేత్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అందరు కూడా కృషి చేయాలన్నారు. ఈ స్వఛసేవా కార్యక్రమానికి గాను దేవస్థాన శాఖాధిపతులను, అన్ని విభాగాల పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎం. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, పలువురు సహాయకార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, పలు విభాగాల సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.





# భార్యను చంపి ముక్కలు చేసి.. కుక్కర్‌లో ఉడికించిన భర్త




**"తెలంగాణ ప్రతినిధి :- జనవరి 23 పల్లె వెలుగు** రంగారెడ్డి జిల్లా మీర్‌పేటలో దారుణం చోటు చేసుకుంది. భార్యను చంపి

మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించిన భర్త ఉదంతం కలకలం రేపింది. ఈనెల 18న తన భార్య వెంకటమాధవి కనిపించడం లేదంటూ ఆమె తల్లిదండ్రులతో కలిసి భర్త గురుమూర్తి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని తెలుసుకున్న పోలీసులు.. గురుమూర్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తానే భార్యను హత్య చేశానని అంగీకరించాడు. మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించానని, ఆ తర్వాత వాటిని జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు తెలిపాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై ఆధారాలు సేకరించే పనిలో ప్రస్తుతం పోలీసులు ఉన్నారు. మృతదేహం ఆనవాళ్ల కోసం గాలింపు చేపట్టారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరయ్యారు. ప్రస్తుతం కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. 13 ఏళ్ల క్రితం వెంకటమాధవితో గురుమూర్తికి వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. తూప్రాన్‌పేట్‌లోని దండుపల్లిలో నివాసముంటున్నారు. వెంకమాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని మీర్‌పేట పోలీసులు తెలిపారు.

# నేతాజీ సుభాస్ చంద్ర బోస్ జయంతి.

**-ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్.**




**బేతంచెర్ల జనవరి 23 పల్లె వెలుగు .** స్వాతంత్ర్య సమరయోధుడు బెంగాల్ టైగర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నా ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలోనేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ నేతాజీగా పేరుగాంచిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్. ఆయన జనవరి 23 1987 లో ఒరిస్సారాష్ట్రం లోని కటక్ లో జన్మించారు. రెండు పర్యాయాలు నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్నప్పటికీ, గాంధీజీతో తలెత్తిన సిద్ధాంత పరమైన విభేదాల కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. అహింసా వాదంతో స్వాతంత్రం సాధించలేమని నినదించి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను స్థాపించారు. ఆయన మీద గారిబాల్డి మజిలీల ప్రభావం ఉండడంతో ఆయన 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు ఆంగ్లేయుల పై పోరాడేందుకు రష్యా, జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించాడు. భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు అవస్తాహితుకులతో భారత జాతీయ సైన్యం ఏర్పాటు చేశాడు. జపాన్ ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేశారని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు శ్రీకర్ కిషోర్, సురేష్,హుస్సేన్, పవన్, మధు,హనుమతేజ, వెంకీ ప్రశాంత్,సురేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** ..తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. లోకేష్ తన మార్క్ రాజకీయాలతో రాష్ట్ర ప్రజలందరిలో చెరగని అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు.. విద్య, ఐటి శాఖల మంత్రిగా ఎనలేని కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, ఐటీ రంగాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే విధంగా శ్రమిస్తున్నారన్నారు.. ఇక పార్టీ జాతీయ కార్యదర్శి గా పార్టీ బలోపేతానికి రాష్ట్రంలో కోటి పైగా సభ్యత్వాలు చేయించి సరి కొత్త రికార్డు సృష్టించారన్న ఎం.నాగరాజు.. లోకేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు..

# విద్య, అండ్,ఐటీ శాఖ మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు



**దొర్నిపాడు జనవరి 23 పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు యువగళం రథసారథి ఆంధ్రప్రదేశ్ విద్య మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా దొర్నిపాడు మండలం అమ్మి రెడ్డి నగర్ గ్రామ టిడిపి నాయకుడు చక్రవర్తి నాయుడు ఆయనకుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు పెద్దపీట వేస్తూ చదువుకున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగం ఉపాధి, అవకాశాలు కల్పించడం కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి, లక్ష్యం, ఆశయం, గొప్పదన్నారు , ఆయురారోగ్యాలతోఆయన 100 జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు ఆయన లక్ష్యం ,ఆశయం నెరవేరాలని ఆయన చేసిన యువ గళం పాదయాత్రలో ఆయన వెంట నడిచామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులకు సాధికారత కల్పనే పొలంబడి లక్ష్యం

**రైతులకు దిక్సూచిలా పొలంబడి ఏఓ పవన్ కుమార్..**




**వెలుగోడు జనవరి 23 పల్లె వెలుగు .** పెట్టుబడులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేలా రైతులకు సాధికారత కల్పించడమే ఇండి గ్యాప్ పొలంబడి లక్ష్యమని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. వెలుగోడు మండలం వెలుగోడు గ్రామంలో ఏఓ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రబి సీజనులో ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ నిమిత్తం మన ఊరి నేస్తాలు అనే రైతు ఉత్పత్తిదారుల సంఘంతో అనుసంధానించి మేలైన వ్యవసాయ పద్ధతులతో పొలంబడి కార్యక్రమం మినుము పంటలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలనే సంకల్పంతో రైతులకు రసాయనిక రహిత వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ, విత్తనం నుంచి విక్రయం వరకు సమగ్ర ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ, కలుపు యాజమాన్యం, నీటి యాజమాన్యం సమగ్ర పంటల యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మేలైన వ్యవసాయ పద్ధతులతో అవగాహన కల్పించడంతో పాటు రైతులను సాంకేతికంగా సుశిక్షితులుగా తయారు చేస్తున్నామన్నారు. పర్యావరణ అనుకూల సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని పేర్కొన్నారు. అవసరమైన మేర మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడుతూ, సాగు ఖర్చు తగ్గించుకోవాలని, నాణ్యమైన అధిక పంట దిగుబడులు పొందాలని పేర్కొన్నారు. రైతులు ఎఫ్పీఓలలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఇండ్ గ్యాప్ పద్ధతులు పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ ద్వారా రైతులు స్కోప్ సర్టిఫికెట్ను పొందడం వంటి అంశాలను వివరించారు. స్కోప్ సర్టిఫికెట్ అనంతరం డిజి రెడీ సర్టిఫికెట్ పొందవచ్చన్నారు. దీని ద్వారా 135 దేశాల్లో రైతులు సొంతగా లేదా రైతు గ్రూపులుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవోతోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# 26న మాంసపు విక్రయాలు నిషేధం

**నగరపాలక ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి**



**కర్నూలు పల్లె వెలుగు** ....నగరంలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, మాంసపు విక్రయాలు చేయరాదని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబేళాలు, మాంసపు అమ్మకపు దుకాణాలు ఆదివారం రోజున మూసివేయాలని, హెూటళ్ళు, రెస్టారెంట్లలలో సైతం మాంసపు పదార్థాలు విక్రయించకూడదని పేర్కొన్నారు. అందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే, వారి వ్యాపార ట్రేడ్ లైసెన్స్ రద్దు, భారీ జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున వ్యాపారాలు సహకరించాలని ప్రజారోగ్య అధికారి కోరారు.

# జనవరి 27 న ఆంధ్రభోజడు మహా చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల జయంతి

**ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించండి**

**జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్రబాబు పిలుపు**



**కర్నూలు పల్లె వెలుగు** ...జనవరి 27న త్రిసముద్రాదీశ్వర ఆంధ్రభోజ మహా చక్రవర్తి శ్రీ క ృష?దేవరాయల జయంతి వేడుకలు ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్రబాబు పిలుపు పిలుపునిచ్చారు. స్థానిక కర్నూలు నగరంలోని జిల్లా బలిజ సంఘం కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీక ృష? దేవరాయల జయంతి విషయంలో సందిగ్ధం వీడిందని, ఇప్పటి వరకు ఫిబ్రవరి 16 అని కొంత మంది, కాదు జనవరి 17న జయంతి జరపాలని మరికొంతమంది వాదిస్తూ వస్తున్నారని, శ్రీ క ృష?దేవరాయల కుమార్తె మోహనాంగి రాసిన మరీచి పరిణయం అనే కావ్యంలో రాయల వారి జన్మదినం గురించి ప్రస్తావించిందని తెలిపారు. విక ృతి నామ సంవత్సరం, పుష్య మాసం, క ృష?పక్షం, ద్వాదశి, శుక్రవారం రాయలవారు జన్మించారని మోహనాంగి పేర్కొన్నారని, మరీచి పరిణయంలోని ఈ పేజీలను సోదరుడు పోలిశెట్టి సత్తి రాయుడు సేకరించారని తెలిపారు. అఖిల భారత కాపు బలిజ చరిత్ర సంకలన సమితి కన్వీనర్ దూపం అభిమన్యుడు, కర్నూలు జిల్లా ప్రముఖ జ్యోతిష్యులు అమరం నరేష్ నిర్ధారణ మేరకు శ్రీ క ృష? దేవరాయల జయంతి జరుపుకునే వారందరూ జనవరి 27వ తేదీన మాత్రమే జరుపుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అన్ని ఒపి విభాగాలలో ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు వరకు వారి సంబంధిత సీనియర్ ఫ్యాకల్టీ వైద్యులు ఒపీ విభాగం అందుబాటు ఉండేలా చూసుకోండి





## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కానారేన్స్ హాల్ అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష సమావేశం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు పల్లె వెలుగు** .. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కానారేన్స్ హాల్ లో వివిధ విభాగాల తో ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ:** ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్య సేవ కు సంబంధించిన ప్రభుత్వం నుండి కొత్త టార్గెట్లను ఇవ్వడం జరిగింది ఆ టార్గెట్లు అనుసరించి ఇప్పుడు మరింతగా ఇంక్రీజ్ చేసి ఇంప్లిమెంటేషన్ చేయాలని సంబంధించిన హెచ్చోడిలకు ఆదేశించారు.

ఈ హాస్పిటల్ ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ లో డిశ్చార్జ్ ఐపీ మాడ్యూల్ ను ఇంకా బాగా ఇంప్రూవ్మెంట్ చేయాలన్నారు.

**పలు విషయాలపై సమీక్ష**

స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్ ఆసుపత్రికి వీలైనంత త్వరగా సేవలు ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ విభాగాధిపతులతో సమీక్షించి వారికి అవసరమైన ఇటువంటి సేవలు మరియు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

ఆస్పత్రిలోని ఒపి 333 వెల్నెస్ క్లినిక్ ప్రారంభించడం జరిగింది ఇది సోమవారం మరియు బుధవారాలలో ఒపి ఉంటాది, దీనికి సంబంధిత ఆయా విభాగాల నుంచి అవసరమైన పేషెంట్లకు రెఫర్ చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చేటట్లు చూడాలని హెచ్చోడిలకు ఆదేశించారు.ఆసుపత్రిలో అన్ని ఒపి విభాగాలలో ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు వరకు వారి సంబంధిత సీనియర్ ఫ్యాకల్టీ వైద్యులు %వ్రా% విభాగం అందుబాటు ఉండేలా చూసుకోవాలని హెచ్ఓడీలకు ఆదేశించినట్లు తెలిపారు.అన్ని విభాగాలకు సంబంధించిన ఎమర్జెన్సీ డ్రగ్స్ లోకల్ పర్చేస్ కింద కొనడానికి వారికి కావాల్సిన డ్రగ్స్ పై సమీక్షించినట్లు తెలిపారు.

న్యూ డయాగ్నస్టిక్ విభాగం 1%హ్% ఫ్లోర్ లో (%×జ౧౧%) హిమోగ్లోబినోపతి రక్త పరీక్షల కేసుల నమోదు కొరకు నమూనాలను ప్రతి మంగళవారం మరియు శుక్రవారం ల్యాబ్ కు పంపించాలని హెచ్ ఓ డి లకు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.సీతారామయ్య, %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, ఆసుపత్రి ఏడి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# కర్నూలు జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులుగా వి.శ్రీనివాసులు



**కర్నూలు పల్లె వెలుగు** .. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు నియోజకవర్గానికి చెందిన వి శ్రీనివాసులను పార్టీ కర్నూలు జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి నా మీద నమ్మకంతో నాకు ఏ పదవి ఇచ్చినందుకు క ృతజ్ఞతలు నాకు ఇచ్చిన పదవికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని ఆయన తెలియజేశారు.

# స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివస్...




## అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ

**కర్నూలు పల్లె వెలుగు** ....ప్రతి విద్యార్థి స్వఛతే వైపు ఒక అడుగు ముందుకు వేయాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ పిలుపు నిచ్చారు అన్నారు... గురువారం కర్నూలు మెడికల్ కళాశాలలోని విద్యార్థులు సిబ్బంది కలిసి కాలేజీ ఆవరణంలో మరియు ప్లే గ్రౌండ్లో స్వఛ్ ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, పని ప్రదేశంలో, చదువుకునే ప్రదేశంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని కోరారు. జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని తద్వారా సమాజము కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ స్వచ్ఛతా దివస్ యందు కళాశాల విద్యార్థులు అధ్యాపకలు, సిబ్బంది యన్ యస్.యస్ , యన్.సి.సి సభ్యులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది..



# పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10 వేలు జరిమాన.

## కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు.

## గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం .




**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. జరిగిన విషయం..కర్నూలు జిల్లా, గోనెగండ్ల మండలం , గంజ హల్లి గ్రామంకు చెందిన దర్గా షేక్షావలి ( 30 సం.రాలు) జెసిబి కి డ్రైవర్ గా పని చేస్తున్నాడు . కర్నూలు , మహావీర్ నగర్ లో ఓ మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. సదరు కర్నూలు , మహావీర్ నగర్ కు చెందిన మైనర్ బాలిక తల్లి జి. శాంత ఫిర్యాదు మేరకు 2021 ఆగష్టు 12 వ తేదీన కర్నూలు మహిళా పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 74 / 2021 %బ/ం 376 (2) అ 376(3) 506 ౹ౡ్రజ ఖఅ౧ ూవ౩ 6 శీట% పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. అప్పటి మహిళా పియస్ డిఎస్పీ వెంకటరామయ్య దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టుూశీఎంశీ%) జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు నిందితుడుకి 20 సంవత్సరాల జైలు శిక్ష , రూ. 10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితు రాలికి ప్రభుత్వం తరపున రూ. 2 లక్షల నష్ట పరిహారం వచ్చే విధంగా జడ్జి భూపాల్ రెడ్డి తీర్పు వెలువరించారు. ముద్దాయికి శిక్ష పడటంలో క ృషి చేసిన స్పెషల్ పి.పిలు వెంకటేశ్వరెడ్డి , ప్రకాష్ రెడ్డి, దర్యాప్తు అధికారి మహిళా పియస్ డిఎస్పీ వెంకటరామయ్య , మహిళా పియస్ కోర్టు కానిస్టేబుల్స్ మధుశంకర్, గోపి లను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అభినందించారు.మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పేర్కొన్నారు.

# మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు.



**నంద్యాల ప్రతినిధి జనవరి 23 పల్లె వెలుగు** నంద్యాల మండలం లోని పెద్ద కొట్టాల గ్రామంలో కత్తెర పురుగు నివారణకు క్లోరోఫిరిఫోస్ 400 %ఎశ్రీ% లీటర్ నీటికి ం ఒక లీటర్ నీటికి 5 %ఎశ్రీ% వేప నూనె మొదటి దఫా లో పిచికారీ చేయాలి. నివారణ కానీ సమయం లో స్పైనోసాద్ పిచికారీ చేసుకోవాలి అనిఅగ్రికల్చర్ టెక్నాలజీ మానేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ ), అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ (ఎటిఎం) నంద్యాల టి. రాజేష్ వివరించడం జరిగింది.

# బేతంచెర్ల లారీ డ్రైవర్ మృతి.




**బేతంచెర్ల జనవరి 23 పల్లె వెలుగు** జనవరి 19వతేది ఆదివారం నాడు అస్వస్థతకు గురైన బేతంచెర్ల మండల లారీ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఎ.మాదన్న ( వయస్సు 47సం. లు). కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరి,చికిత్స పొందుతూ గురువారం చనిపోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే బేతంచెర్ల పట్టణం దుర్గాపేట నివాసి ఎ. మాదన్న డ్రైవర్ గా బేతంచెర్ల లారీవర్కర్స్ యూనియన్లో 1992 వ సంవత్సరములో యూనియన్ సభ్యుడుగాచేరాడు.కమిటి సభ్యుడుగా యూనియన్ కార్యక్రమాలలో చురుకుగాపాల్గొని పని చేసే వారు. స్వగ్రామం అంగుదాడు గ్రామం. బేతంచెర్ల లో పెళ్లి చేసుకొని,బేతంచెర్ల పట్టణం దుర్గాపేటలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు.ఈయనకు భార్య వెంకటేశ్వరమ్మ మరియు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు కలరు.ఈయన మ ృతి పట్ల యూనియన్ నాయకులు,బంధు, మిత్రులు తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు.బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ కమిటి నిభందనముల ప్రకారం, చనిపోయిన డ్రైవర్ ఎ.మాదన్న మట్టి ఖర్చులకు గాను, ఆయన భార్య వెంకటేశ్వరమ్మకు,10 వేలు రూపాయలును, యూనియన్ నిధినుండి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై ఎల్లయ్య,వై వెంకటేశ్వర్లు అందజేశారు.లారీ డ్రైవర్లు మాదన్న మ ృతికి సంతాపం తెలిపారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి సంజీవ నాయుడు, జె.శ్రీనివాసులు,కె రమణా రెడ్డి డి.రాజు,హరిప్రసాద్, ధనుంజయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# 13 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 280 మంది అభ్యర్థులు ఎంపిక.





**కర్నూలు పల్లె వెలుగు** .......పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూా% రెండవ బెటాలియన్ లో 13 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 411 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 298 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 174 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 275 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 13 వ రోజు 280 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-విద్యుత్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలి**

**-మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించాలి**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు**):శాసనసభ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలని అలాగే గ్రామాలలో ఉన్న అర్హులైన పేదలకు మూడు సెండ్ల ఇళ్ల స్థలాలు మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్న అర్హులైన పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని. డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ముఖ్యుల సమావేశము. జి లక్ష్మీదేవి. అధ్యక్షతన జరిగింది.ఈ సందరరేగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని మాట్లాడుతూ ప్రధానంగా ఎన్నికలలో ముఖ్యమైన హామీ అయినా విద్యుత్ చార్జీలను ఎట్టి పరిస్థితులలోనూ పెంచబోమని ఒకవేళ పెంచినా ప్రభుత్వం భరిస్తుందని కూటమి ప్రభుత్వం బహిరంగంగా ఎన్నికల సభలలో హామీ ఇచ్చారు. కాగా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిందన్నారు. ప్రస్తుతం మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పి శ్రావణి మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మద్యం దుకాణాల పాలసీని పరిశీలించి దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాల నిండిన బాలికలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఇంతవరకు ఎటువంటి హామీలను నెరవేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు ఎక్కువయ్యాయని అందువల్ల ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో.. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి. రజిత ఆఫీస్ బేరర్స్ మూర్తి జాబి.స్వాతి సుశీలమ్మ.లక్ష్మీదేవి. ప్రమీల. లక్ష్మీదేవి పాల్గొన్నారు.




## కల్మషం లేని కళాత్మక నవ్వు ఆమె సొంతం.



**మంత్రాలయం జనవరి 23 (మంత్రాలయం ప్రతినిధి పల్లె వెలుగు** అర్ధనగ్న ప్రదర్శనతో అందాన్ని ఆరబోస్తున్న అతివలకు చెంపపెట్టుగా నిండైన వస్త్రధారణతో ఓ అందం కుంభమేళాలో తలుక్కు మంది. కోట్ల జనాభాలో మధ్య మిలమిట్లుగొలిపే తేనె కళ్ళ సుందరి వైపు ప్రసారం మాధ్యమాలు కన్నేసి మనసును పారేసుకున్నాయి. పూసల దండలు అమ్ము కోవడం తప్ప ఇంకేమీ ఎరుగని ఆముగ్ధ వింత సమాజానికీ విస్తుబోయింది. సుర్మా అద్దుకున్న పిల్లికళ్ళతో కల్మషం లేని కళాత్మక నవ్వుతో రుద్రాక్ష దండల గాగ్రచోలి చమ్కీల మధ్య ఎన్నో భావాలు కుంభమేళై వర్షించాయి. ముత్యాలహారాలు అమె ముందు చిన్నబోయాయి.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లాలోని వివిద పోలీసు స్టేషన్ ల పరిదులలో స్కూల్ మరియు కళాశాలలో సంబందిత పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సంధరరేగా పోలీసు అదికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. హెల్మెట్ ధరించకపోవడం మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై చాలా మందికి అవగాహన ఉంది. కానీ నిర్లక్ష్యంతో పాటించడం లేదు. ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారు. జిల్లాలో పోలీసు అధికారులు స్కూళ్లు, కాలేజీలతో పాటు ముఖ్యమైన కుడల్లలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు.రోడ్డుప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖా పనిచేస్తుందని కావున వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్,రోడ్డు భద్రత నిభందనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సైబర్ క్రైమ్ నేరాల గురించి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.



1.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆద్వర్యంలో మున్సిపల్ టౌన్ హాల్ నందు %ౌా

%2.బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్ మోహన్ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ నందు ...

3.గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి రాజరాజేశ్వరి స్కూల్ నందు %ౌా.

%4.ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్ మరియు ఇన్స్పెక్టర్ రాము ప్రభుత్వ పాఠశాల నందు...

5.బేతంచర్ల ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు రీడ్ కాలేజీ నందు...

6.సిరివెళ్ల ఇన్స్పెక్టర్ వంశీధర్ విమల హై స్కూల్ యెర్రగుంట్ల నందు....

7.బ్రాహ్మణకొట్కూర్ ఎస్ఐతిరుపాల్ మోడల్ స్కూల్ నందు ....

8.ఆళ్లగడ్డ ఎస్ఐ నాగీణ కెపిజి హై స్కూల్ నందు...



9.డోన్ ఎస్ఐ మమత మోడల్ స్కూల్ నందు...

కొత్తపల్లి ఎస్ఐ కేశవ గవర్నమెంట్ హై స్కూల్ నందు....

10.ఉయ్యాలవాడ %ా×% వెంకటేశ్వర్లు మోడల్ స్కూల్ నందు...11.రుద్రవరం ఎస్ఐ భూపాలుడు స్కూల్ నందు.....12.ముచ్చుమర్రి ఎస్ఐ స్కూల్ నందు....13. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరిప్రసాద్ కందుకూరు మోడల్ హై స్కూల్ నందు..జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



## ఘనంగా ఎరుకల స్వామి ఆరాధన మహోత్సవం



**దొర్నిపాడు జనవరి 23 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ని పురాతన కోట మైదానంలో జీవ సమాధి కావబడిన ఆది అల్లూరి ఎరుకల స్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో గురువారం పూజాదికార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా గ్రామంలో ఆది అల్లూరి ఎరుకల స్వామిసంచరించి ఇక్కడ పరమపదించి జీవ సమాధి అయిన సందరరేగా గత 100 సంవత్సరముల నుండి ఆయన ఆరాధన ఉత్సవ కార్యక్రమాలను ప్రజల సహకారంతో అన్నదాన సాంస్కృతిక, భజన పోటీ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు గురువారం ఉదయం పూజారి పారాయణ కార్యక్రమాలతో ప్రారంభమై విశేష పూజారి కార్యక్రమాలను పురోహితులు ఇంద్రగంటి లక్ష్మీకాంత శర్మ శశికాంత్ చర్మలచే నిర్వహించినట్లు వారు తెలిపారు, ఆరాధన మహోత్సవ కార్యక్రమాలను తిలకించడానికి వివిధ జిల్లాలు రాష్ట్రాలు ,తాలూకాలు గ్రామ ,మండలాల నుండి విశేషంగా ప్రజలు పాల్గొంటారు గురువారం రాత్రి భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప అధ్యక్షులుగా సురేష్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 .పల్లె వెలుగు** హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప అధ్యక్షులుగా నంద్యాల పి .సురేష్ ను నియమించారు. ఈ సందరరేగా సురేష్ మాట్లాడుతూ నాకు ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చిన హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా అధ్యక్షులు వ్యవస్థాపకుడు అయ్యప్ప కి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మొమిన్ భాష కి తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ కి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఉదయ్ శంకర్ కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .ఇప్పటి వరకు భారతీయ నృత్యకళలు ,సంగీతం ,క్రీడలు ,వికలాంగుల సేవ మరియు పర్యావరణ సంరక్షణ వంటి ఎన్నో కార్యక్రమములు చేపట్టాను ,ఇప్పుడు మానవ హక్కుల సంస్థ ఆల్ ఇండియా ద్వారా ఇంకా సమాజానికి ఉపయోగపడతాను.ఈ అవకాశం కల్పించిన కమిటీ సబ్యులకు ,పెద్దలకు నా ధన్యవాదాలు .

## వేద పాఠశాల ముగ్గురు విద్యార్థులు డ్రైవర్ రోడ్డు ప్రమాదం జరిగి, చనిపోయిన కుటుంబ బాధితులకు ఉద్యోగ,ఆర్థికంగా మంత్రాలయం మఠం వారు ఆదుకోవాలి



**మంత్రాలయం. 23-01-2025, పల్లె వెలుగు** జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో నేడు మంత్రాలయం పీఠది పతులకు, %వీ=ా% గార్లకు అర్జీ ఇచ్చి ఈ సందర్భంగా జై భీమ్ %వీ=ాా% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ కర్నూలు జిల్లా మంత్రాలయం గురు సార్వభౌమ వేద పాఠశాల విద్యార్థులు ముగ్గురు, డ్రైవర్ మొన్నటి దినమున కరా?టకలో రోడ్డు ప్రమాదంతో చనిపోవడం జరిగింది. వీరి కుటుంబాలకి మంత్రాలయం మఠంలో ఉద్యోగాలు,ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియో, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి 5 లక్షలు ఆర్థిక సాయం ఇప్పించి, ప్రభుత్వం నుండి కూడా 10 లక్షల ఇవ్వాలని కోరుతూ....

కర్నూలు జిల్లా మంత్రాలయం వేద పాఠశాల విద్యార్థులు 21-01-2025 వ తేదీన కరా?టక రాష్ట్రం హంపిలోని శ్రీ నరహరి తీర్థుల ఆరాధన మహోత్సవాలకు తూఫాన్ లో బయలుదేరారు. ఈ క్రమంలో సింధనూరు సమీపమునందు టైరు పేలి,అదుపుతప్పి,బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనం నుజ్జు కావడంతో అందులోన వేద పాఠశాల విద్యార్థులు ముగ్గురు 1. అభిలాష 2. హైవదన 3. సుజేంద్రతో పాటు డ్రైవర్ శివ నలుగురు అక్కడకక్కడే దుర్మరణం చెందారు. మరో ఆరుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన చాలా బాధాకరం. ఇలాంటి సంఘటనలు మరోసారి వేద పాఠశాలలో జరగకుండా జాగ్రత్తలు తీసుకొని చనిపోయిన బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం, మంత్రాలయం మఠంలో ఉద్యోగాలు, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం,ఒక్కొక్కరికి 5 లక్షల ఆర్థిక సాయం అందించేవిధంగా చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా చనిపోయిన బాధిత కుటుంబాల ఒక్కొక్కరికి 10 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని మాట్లాడి, బాధితులకు న్యాయం జరిగేంత వరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటం చేస్తుందని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగరత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి సంఘటి యోహాను మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షుడు గాడిమోడి నరసింహులు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల నాయకులు సురేష్, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 23వ తేదీ కిషోర్ వికాసం ఫేజ్ 2 శిక్షణ కార్యక్రమం.



**కర్నూలు పల్లె వెలుగు .** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనవరి 23వ తేదీ కిషోర్ వికాసం ఫేజ్ 2 శిక్షణ కార్యక్రమం. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌమార బాలికల సమస్యలు ఆరోగ్యవంతమైన అలవాట్లు, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ ,బాలికల నైపుణ్యాలు పెంపొందించడం ,ట్రాఫికింగ్ , బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న హై స్కూల్ హెడ్మాస్టర్స్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎంఈఓ ,వెలుగు ఏపిఎం, మండల మహిళా సమాఖ్య, గ్రామ మహిళాసమైక్యసభ్యులు ,సచివాలయంలోని మహిళా పోలీసులు ,వెలేరే సెక్రటరీలు, హెల్త్ సెక్రిటరీలు , ఐసిడిఎస్ సూపర్వైజర్స్, %జూం% ,సి డిపిఓ, ఏసిడిపిఓ పాల్గొన్నారు

# నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు



-నారా లోకేష్ యువగళం తో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు

-నారా లోకేష్ జన్మదినాన్ని పండగల చేసుకున్నాం

నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో పలు వార్డులలో నిర్వహించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ , రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందఠరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని . ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు . నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారని. చరిత్రలో ఎన్నడు లేని విధంగా లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తేవటంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని . వారసత్వం పేరుతో వ్యవస్థలను తప్పుదోవ పట్టించకుండా ఒక సిస్టంతో ముందుకు వెళుతున్న నాయకుడు నారా లోకేష్ అన్నారు . నారా లోకేష్ ను చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని నారా లోకేష్ రాష్ట్రానికి అమూల్యమైన నాయకుడిలా మారబోతున్నారని. నాయకుడిగా మారాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి యువగళం తో వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని. ఒక అనుభవమైన లెజెండ్ లీడర్ నాయకత్వంలో నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు . ఈ సందఠరేగా నారా లోకేష్ కి నంద్యాల ప్రజలందరి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు మంత్రి ఫరూక్ తెలియజేశారు .. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి వార్డు ఇన్చార్జిలు , వార్డు ప్రెసిడెంట్లు , నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు



బనగానపల్లె జనవరి 23 పల్లె వెలుగు తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవాలని జె.ఎస్.ఎస్ అధ్యక్షులు బ్రహ్మానంద చారి అన్నారు. గురువారం మండల పరిధిలోని నందివర్గం విజయానికేతన్ పాఠశాల యందు శ్రీ జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో నైతిక విలువల విశిష్టత తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ చదువులో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం ఏర్పాటు చేయడం జరిగినది ముందుగా సదస్సు ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని ప్రతి ఒక్కరు తల్లి తమ తల్లిదండ్రులను ప్రేమించాలని అమ్మ ప్రేమ మంచి నీరు లాంటిదని నాన్న గాలి లాంటివాడని అమ్మ ప్రేమ కనపరుస్తుందని నాన్న ప్రేమ ఆక్సిజన్ లాంటిదని అన్నారు బ్రహ్మానంద చారి మాట్లాడుతూ మీ అమ్మమ్మ జేజి జేజి నాయనా తాత వ ృద్ధులను ప్రేమించాలని ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులను వ ృద్ధాశ్రమంలో వదలడం బాధాకరమని అన్నారు మీ పిల్లలు కూడా మిమ్మల్ని గమనించుతారని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు నైతికల విలువ గురించి వివరించారు పాఠశాల హెచ్ఎం సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన బ్రహ్మానందచారికి క ృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి రవి కుమార్ వెంకట్ రెడ్డి వెంకీ అమరేశ్వరి సుజాత సుచరిత విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం..







### రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె,జనవరి 23 పల్లె వెలుగు కూటమి ప్రభుత్వము ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి అవిరలా క ృషి చేస్తున్నారని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. గురువారం కోవెలకుంట్ల లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, భారత స్వాతంత్ర ఉద్యమంలో పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను అయన ఆవిష్కరించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ నేటి యువత పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఆనాడు సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సంగ్రామం కోసం ఆర్మీ ని స్థాపించి బ్రిటిష్ వారితో పోరాడరని ఇప్పటి యువత దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరుతున్నారంటే అది ఆయన పోరాట స్ఫూర్తి అని అన్నారు .అంతకు ముందు జమ్మలమడుగు మలుపు వద్ద ప్రజాసంఘాల నేతల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందఠరేగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు పంచాయతీ సర్పంచ్ మెట్ట సరళ తదితరులు, ఇతర అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికయిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు పల్లె వెలుగు ...జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గత ఏడాది బాపట్ల కలెక్టర్ గా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కన్పరిచినందుకు ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ కు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను ఎంపిక చేసింది.. ఓటర్ల జాబితా తయారీ, ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం, ఎన్నికలను సజావుగా నిర్వహించడం తదితర అంశాలను ద ృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్న కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును స్వీకరిస్తారు.

# పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడు







**ప్రాజెక్టు క్యాంప్ కార్యాలయం నుండి పోలవరం వ్యూ ప్రాంత పరిశీలన.**

**అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్న మంత్రి నిమ్మల.**

**కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ వద్ద యంత్రాల పనితీరు పరిశీలన.**

**ల్ల పనులపై ప్రాజెక్టు సిఈ నరసింహమూర్తి నుండి వివరాలను తెలుసుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు.**

ఏలూరు పోలవరం చీఫ్ బ్యూరో, జనవరి 23: పల్లె వెలుగు పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను గురువారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. ఆ మేరకు అధికారులతో సమన్వయం చేసుకొని ప్రాజెక్ట్ నిర్మాణా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. 2025 నాటికి 41. 15 మీటర్లకు పునరావస

పనులు పూర్తి చేసేందుకు ఇటీవల వెయ్యి కోట్లు నిర్వాసితులకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. రెండవ దశలో 45.72 మీటర్ల ఎత్తుకు పూర్తి చేసేందుకు అవసర మైన పునరావాస పనులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. ఇందుకోసం కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని, మూడో కట్టర్ ఏప్రిల్ నాటికి వస్తుందన్నారు మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయా ఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. షెడ్యూల్ ప్రకారంగానే జనవరిలో డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభించామని, గతంలో కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ధ్వంసం చేశారాన్నారు .తుగ్లక్ పాలనతో పోలవరం పనులు ఎంతో వెనుక పడ్డాయి అన్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం వల్ల మరో రూ. వెయ్యి కోట్ల ప్రభుత్వంపై భారం పడిందన్నారు. పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు- నిర్వాసితులకు న్యాయం చేసి 2027 కి పోలవరం పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి డయా ఫ్రమ్ వాల్ ప్రాంతంలో జరుగుతున్న పనులు పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి బావర్ కంపెనీ ప్రతినిధులు వివరించారు. బెంటో నైట్ మిశ్రమం ప్లాంటును పరిశీలించారు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి పానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ పరిశీలించారు. అనంతరం అదికారులతో సమావేశమైన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 2026 జూలై నాటికి నిర్వాసితులను తరలించడం తో పాటు , ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మౌళిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాలనీల్లో దేవాలయాలు, శ్మశానాలు నిర్మించలేదనేది తన ద ృష్టికి వచ్చిందని, వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ లో సిబ్బంది ఖాళీలు వెంటనే క్లియర్ చేయాలన్నారు. వచ్చే వారం పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వచ్చే అవకాశం ఉందని , అప్పటికి అన్నీ వివరాలు సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ బకాయులను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగానే ఉందన్నారు. ప్రతి నెల పునరావాస కాలనీల పనుల పురోగతిని కనబరచాలన్నారు.

**చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ**

ప్రస్తుతం నిర్వశిత కాలనీలలో పనులు జరుగుతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైకర్ చైర్మన్,బోరగం శ్రీనివాసులు, జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్ట్ సిఈ కె.నరసింహ మూర్తి, ఎస్ఈ ఆర్ రామచంద్ర రావు, చింతూరు పిఓ, అపూర్వ భరత్, రంపచోడ వరం సబ్ కలెక్టర్ కలపశ్రీ ,కేఆర్ పురం ఐ టిడిఏ పిఓ, కే రాముల నాయక్,జంగారెడ్డి గూడెం ఆర్డీవో యం.వి.వెంకట రమణ,మెగా కంపెనీ అధికారులు, అంగర సతీష్,మురళీధర్, చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగమణి, ఈఈలు పి వెంకటరమణ, పి వెంకటేశ్వర రావు, ఏలూరు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి, మాజీ ఏఎంసీ చైర్మన్, పి.రామారావు తదితరులు పాల్గొ న్నారు

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయి



**పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే**

**ధ్యేయంగా సమిష్టిగా పనిచేద్దాం**

**వికసిత కర్నూలు గా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి పెట్టాలి**

**20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్**

కర్నూలు పల్లె వెలుగు ..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించిన వికసిత భారత్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న స్వరా?ంధ్ర 2047 లక్ష్యాల సాధనలో 20 సూత్రాల కార్యక్రమం భాగస్వామ్యం వహిస్తుందని 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు.. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టుల అమలుపై 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంక దినకర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు..సమీక్షలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా 20 సూత్రాల పథకం ఛైర్మన్ ఉపాధిహామీ, జల్ జీవన్ మిషన్, పి ఎం జి ఎస్ వై, పి ఎం ఏ వై, టిడ్కో, అమృత్, పీఎం సూర్యఘర్,పిఎం కిసాన్,పిఎం స్వానిధి, నేషనల్ గోకుల్ మిషన్, తదితర పథకాల అమలును లోతుగా సమీక్షించారు.ఈ సందరరేగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు వికసిత్ భారత్ లక్ష్యంగా 2047 నాటికి అభివ ృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించారన్నారు.. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా స్వరా?ంధ్ర సాధన -2047 లక్ష్యంగా ఒక విజన్ తో పనిచేస్తున్నారన్నారు.. వికసిత్ భారత్ లో స్వరా?ంధ్రను భాగ్యస్వామ్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులు, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, అభివ ృద్ధే తారక మంత్రంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు.. అభివ ృద్ధి, సంక్షేమం రెండింటిని సమానంగా తీసుకుంటో ఒక సూర్తితో పని చేస్తున్నారని, 20 సూత్రాల కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యంతో పని చేస్తుందని ఛైర్మన్ తెలిపారు.. వికసిత్ భారత్, స్వరా?ంధ్ర సాధనలో అధికారుల పాత్ర చాలా కీలకమన్నారు...వాస్తవాలు తెలిస్తేనే, పథకాల అమలు సక్రమంగా జరిగే అవకాశం ఉందని, సమీక్షలో పూర్తి వివరాలు తెలియచేయాలని ఛైర్మన్ అధికారులను కోరారు.. అంతిమంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా సమిష్టిగా పనిచేద్దామని ఛైర్మన్ పేర్కొన్నారు..వికసిత కర్నూలు గా తీర్చిదిద్దేందుకు అధికారులు ద ృష్టి పెట్టాలని సూచించారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పేదలకు పనులు కల్పించాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు..ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం 99 లక్షల పని దినాలు కాగా, ఇప్పటివరకు 70 లక్షల 43 వేల పనిదినాలు కల్పించారని, రానున్న 70 రోజులలో పెండింగ్ లో ఉన్న 29 లక్షల పని దినాలను కల్పించి లక్ష్యాలను సాధించాలని ఛైర్మన్ డ్వామా పిడిని ఆదేశించారు.. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో సగటున ఒక్కొక్క కుటుంబానికి 35 పని దినాలు కల్పించారని, రాష్ట్ర సగటు 46 శాతం ఉందని, మార్చి ఆఖరు నాటికి జిల్లాలో కూడా రాష్ట్ర సగటును చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. మెటీరియల్ కాంపోనెంట్ కు పెండింగ్ లో ఉన్న 52 కోట్ల రూపాయలను 70 రోజులలో ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు..నిధులు ఏ మాత్రం వ ృధా కాకూడదని, లక్ష్యాల మేరకు కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని ఛైర్మన్ ఆదేశించారు.. గత ఐదు సంవత్సరాలలో మెటీరియల్ కాంపొనెంట్ లక్ష్యాలు, ఎక్స్పెండిచర్ వివరాలను అందచేయాలని ఛైర్మన్ డ్వామా పిడిని ఆదేశించారు.. పెండింగ్ లో ఉన్న పశువుల షెడ్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఛైర్మన్ పేర్కొన్నారు..జల్ జీవన్ మిషన్ కి సంబంధించి రాష్ట్రంలో గత ఐదేళ్లలో అస్తవ్యస్తంగా పనులు జరిగాయన్నారు....ఫంక్షనల్ హౌస్ హెూల్డ్ ట్యాప్ కనెక్షన్లకు సంబంధించి డ్యాష్ బోర్డు లో నేషనల్ యావరేజ్ 16.7 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యావరేజ్ 32 శాతం ఉన్నట్లు చూపించారన్నారు..పనులు పూర్తి కాకపోయినా పూర్తి అయినట్లు డ్యాష్ బోర్డు లో చూపించారని , ఈ అంశంలో ఎంక్వైరీ జరగాలన్నారు..ప్రాజెక్ట్ వ్యయం 26 వేల కోట్ల నుండి 70 కోట్లకు ఎందుకు వచ్చింది అని ఛైర్మన్ ప్రశ్నించారు.. పనులు ఏమాత్రం పూర్తి చేయకుండా పనులు పూర్తి చేసినట్లు, కేవలం ట్యాప్ లను బిగించి, పనులు పూర్తి చేసినట్లు చూపించారన్నారు..3, 45,790 హౌస్ హెూల్డ్స్ కి గాను 1,96,658 ఇళ్లు పూర్తి చేశారని చెప్తున్నారని, ఏపి నియోజకవర్గాల్లో ట్యాప్ కనెక్షన్లు ఇచ్చారని వివరాలు ఇస్తే వెళ్లి చెక్ చేసి వాటి ద్వారా నీళ్లు వస్తున్నాయో లేదా అని పరిశీలిస్తామన్నారు.. కేవలం ట్యాప్ లు బిగిస్తే పనులు పూర్తయినట్లు కాదని ఛైర్మన్ పేర్కొన్నారు.. 100 శాతం ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యే విధంగా అసెస్మెంట్ జరగాలన్నారు.. గతంలో జరిగిన తప్పులు పునరావ ృతం కాకుండా జల్జీవన్ మిషన్ ను విజయవంతంగా పూర్తి చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు.ప్రధానమంత్రి గ్రామీన్ సడక్ యోజన కి సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఛైర్మన్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు... పంచాయతీ రాజ్ కి సంబంధించిన రోడ్ ల పై గుంతలను పూడ్చేందుకు నిధులను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ఛైర్మన్ ద ృష్టికి తీసుకొని రాగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళ్తామని ఛైర్మన్ తెలిపారు..%గాహీ్% - గ్రామీణ , అర్బన్ అమలుకు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 53 వేల 248 ఇళ్ళు శాంక్షన్ చేసి 38 వేల 996 ఇళ్ళు గ్రౌండ్ చేసి 21 వేల 207 ఇళ్ళు పూర్తి చేశారని వివరాలను ఇచ్చారని, ఇందులో ఎంతమంది లబ్ధిదారులు ఇంట్లో నివసిస్తునారని ఛైర్మన్ హౌసింగ్ పిడి ని ప్రశ్నించారు.. నివాసయోగ్యంగా ఉంటేనే ఇళ్ళు పూర్తయినట్లు పరిగణలోకి వస్తుందని ఛైర్మన్ స్పష్టం చేశారు..2019 సంవత్సరం ముందు ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద జిల్లాలో 25 వేల 624 ఇళ్లు శాంక్షన్ కాగా 5 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, గత ప్రభుత్వం మిగిలిన లబ్ధిదారులను పట్టించుకోలేదని ఛైర్మన్ అన్నారు.. ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు.. ఒకసారి లబ్ధిదారుడు ఎన్రోల్ అయ్యాక మరల ఇల్లు శాంక్షన్ అయ్యే అవకాశం ఉండదన, అందువల్ల వారికి న్యాయం చేయాలని ఛైర్మన్ తెలిపారు.. అలాగే టిడ్కో ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులు ఇళ్లు మంజూరు అయి కూడా, ఇళ్ళ లోకి చేరక, ఇంటి అద్దెతోపాటు బ్యాంక్ ఇన్స్టాల్మెంట్ కట్టుకుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఛైర్మన్ తెలిపారు. టిడ్ కో ఇళ్లకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇన్రాస్ట్రక్చర్ అంటే కేవలం కరెంట్, నీరు, రోడ్లు మాత్రమే కాదని ముఖ్యంగా అక్కడ ఉండే లబ్ధిదారులకు రవాణా సదుపాయం ఉందా దగ్గరలో పాఠశాల, వైద్యశాల ఉందా ? అనే విషయాలను కూడా పరిశీలించి ఏర్పాటు చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు.





## భీమవరం పట్టణంలో ఫిబ్రవరి 1 నుండి క్యారీ బ్యాగులు, డిస్పోజల్ టీ గ్లాసులు నిషేధం ..





**దశల వారీగా జిల్లా అంతటా అమలు...**

**మలి దశలో మరిన్ని ప్లాస్టిక్ డిస్పోజబుల్స్ నిషేధం...**

**హెూటల్స్, కర్రీ పాయింట్స్ , ఫంక్షన్ హాల్స్ డిస్పోజబుల్స్ స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను తప్పక వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 23, పల్లె వెలుగు భీమవరం పట్టణంలో క్యారీ బ్యాగ్ లు, డిస్పోజబుల్ టీ కప్స్ ఫిబ్రవరి 1 నుండి నిషేధానికి కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్వో, మున్సిపల్, డి ఆర్ డి ఎ, డిపిఓ, మెప్మా అధికారులు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్లాస్టిక్ నిరోధానికి చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణాన్ని ప్లాస్టిక్ ఫ్రీ గా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. తొలి అడుగుగా జిల్లా కలెక్టరేట్లో వాటర్ బాటిల్స్, డిస్పోజబుల్ ప్లేట్స్, టీ గ్లాసులు స్థానంలో అన్నింటిని స్టీల్ ఐటమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పట్టణంలో వినియోగం లో ఉన్న క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ టీ గ్లాసులను ఫిబ్రవరి మొదటి వారం నుండి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని గట్టిగా హెచ్చరించారు. వీటికి ప్రత్యామ్నాయంగా ఈ లోపు 120 మైక్రాన్లు లోపు క్యారీ బ్యాగులు లేదా గుడ్డ సంచులు, టీ వినియోగానికి గాజు గ్లాసులు లేదా సిరామిక్ కప్పులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఫిబ్రవరి మొదటి రోజు నుండి షాపులు, స్టాల్స్ నందు టీములు ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నాయని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై తొలి విడతగా అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచన ధోరణిలో మార్పు వస్తేనే అనుకున్న లక్ష్యాలను వేగంగా సాధించగలమన్నారు. త్వరలో ఫంక్షన్ హాల్స్, వివిధ అసోసియేషన్స్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించే వివిధ స్థాయిల్లో వినియోగిస్తున్న ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ఏ ఏ వస్తువులను వినియోగించాలో సూచించడం, సలహాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దశల వారీగా జిల్లా అంతట డిస్పోజబుల్ ప్లాస్టిక్ వస్తువులపై ఆంక్షలకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు స్వలాభాలను, ప్రజలు సులువైన అనారోగ్యం మార్గాలను విడనాడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడానికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో ఏ విధంగా జబ్బుల బారిన పడుతున్నామో ప్రత్యేకంగా ఏ ఒక్కరికి చెప్పనవసరం లేదని అన్నారు. క్లాత్ బ్యాగులను కూడా పెద్ద ఎత్తున తయారు చేసి మార్కెట్లో అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అరటి ఆకులు, చేతితో కుట్టిన ఇస్తరాకులు, తాటాకు బుట్టలతో భోజనాలు రోజుల నుండి నేడు ప్రతి ఒక్కదానికి ప్లాస్టిక్ కవర్లనే వినియోగించడంతో మనుషులకు, త్రాగునీటి వనరులకు, జంతువులకు భారీ ముప్పు కలుగుతుందని తెలిసి కూడా దానవైపే ఎందుకు అడుగులు వేస్తున్నామో ప్రతి ఒక్కరూ ఒకసారి ప్రశ్నించుకోవాలన్నారు? తొలి దశలో ఆచరణలో కొంత ఇబ్బందికరంగా, అసౌకర్యంగా ఉన్నట్లుగా అనిపించిన ఒక అలవాటుగా మారితే మీరే పదిమందికి చెప్పే స్థాయిలో ఉంటారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఓ అరుణశ్రీ, మెప్మా అధికారి జి.పార్వతి, సంఘ సేవకులు సిహెచ్ క ృష?ంరాజు, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు పాల్గొన్నారు. .



## జాతీయ రోడ్డు భద్రత 36 వ మాసోత్సవాలు, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన సదస్సు

**డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి,**



కర్నూలు పల్లె వెలుగు...కర్నూల్ నగరంలోని పాత బస్టాండ్ లో గల రాయలసీమ డ్రైవింగ్ స్కూల్లో జాతీయ రోడ్డు భద్రత 36 వ మాసోత్సవాలు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో బుధవారం రాయలసీమ డ్రైవింగ్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సి సి బస్ యజమాన్యం, డ్రైవర్స్ మరియు క్లీనర్లు మ్యాక్సీ క్యాబ్ మరియు మోటార్ క్యాబ్ డ్రైవర్ల, ఆటో యూనియన్ నాయకులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీట్ బెల్ట్ ధరించడం పై, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్లోడ్ పై, ఓవర్ స్పీడ్, డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదపై సూచనలు ఇచ్చారు. ఈ సందరరేగా ఆర్టీవో భరత్ చవాన్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు, లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు, అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు, ముఖ్యంగా వాహనాదారులు సెలోౌనే మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు, అదేవిధంగా ఆటో రిక్షా లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపలనీ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో భరత్ చావన్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి బాబు కిషోర్ ఎన్ గణేష్ బాబు, డాక్టర్ జెశన్ అహ్మద్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుళ్లు చలపతి, వి విజయభాస్కర్, మరియు హెూంగార్డులు, సూపర్ ట్రావెల్స్ యజమాని ఇబ్రహీం, అల్లా ట్రావెల్స్ యజమాని మహబూబ్ బాషా, సీసీ బస్ డ్రైవర్స్, సిఐటియు నాయకులు రవి, మైమూద్ ఆటో డ్రైవర్లు వాహనదారులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం,సెల్ ఫోన్ డ్రయివింగ్ ప్రాణాంతకం మంత్రి సవిత





**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 23పల్లె వెలుగు**

వేగం కన్నా ప్రాణమే మిన్న అని రాష్ట్ర బిసి సంక్షేమం,చేనేత,జౌళి శాఖా మంత్రి సవిత తెలిపారు.,రవాణా శాఖా అధికారుల సమక్షంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు,ఇందులో భాగంగ రోడ్డు భద్రతా వారోత్సవాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏన్టీఆర్ సర్కిల్ నుండి దర్గా సర్కిల్ వరకు మంత్రి డి టి ఓ కరుణసాగర్ రెడ్డి,సిఐ రాఘవన్ ,తో కలిసి ర్యాలీ నిర్వహించారు,దర్గా సర్కిల్ లో మానవ హరం నిర్వహించి,హెల్మెట్ లేకుండ వెళు ్తన్న బైకిస్టుకి హెల్మెట్ తొడిగి,ప్రాణం విలువ తెలియజేసారు మంత్రి,అనంతరం విద్యార్థులతో మాట్లాడుతు మీ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటపుడు జాగ్రత్తలు చెప్పాలని,త్రిబుల్ రైడ్,సీటు బెల్టు లేకుండా ప్రయాణం ప్రమాదమని హెచ్చరించాలన్నారు,అదే విధంగ మీ జన్మదినాలకు మీ తల్లిదండ్రులకు మీరు హెల్మెట్ బహుమతిగ ఇవ్వాలన్నారు, అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతు రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలవలన ఏన్నో ప్రాణాలు పోతున్నాయని,సెల్ ఫోన్ డ్రయివింగ్ చాలా ప్రమాదమని,ప్రతి ఒక్క వాహనదారుడు ఇది గమనించి మీ కుటుంబాలతో సంతోషంగ ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎంవిఐ జయశ్రీ,ఎఎంవిఐ ఉదయ్ కుమార్ నాయుడు,యస్ ఐ వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు..



## సైబర్ నేరాలుబిమత్తు పదార్థాలపై విమల స్కూల్ విద్యార్థులకు అవగాహన: సీఐ వంశీధర్, ఎస్సై చిన్న పిరయ్య



**శిరివెళ్ళ:పల్లె వెలుగు** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల విమల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు గురువారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిరివెళ్ళ సీఐ వంశీధర్, ఎస్సై చిన్నపిరయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా సిఐ వంశీధర్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని, సైబర్ నేరగాళ్లు సెల్ ఫోన్ లకు మెసేజ్ చేస్తున్నారని వారి వలలో పడవద్దన్నారు. అత్యాశకు పోతే ఉన్న డబ్బులు పోతాయన్నారు. ఇన్ స్టాగం ద్వారా కొంతమంది విద్యార్థులు తెలియక తప్పులు చేస్తున్నారన్నారు. ఎస్సై చిన్న పిరయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని ఎక్కడైనా జరుగుతుంటే తమ ద ృష్టికి తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాలు జోలికి వెళితే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. బాల బాలికలు అన్న చెల్లెలా కలిసిమెలిసి చదువుకోవాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విమల స్కూల్ హెడ్ మాస్టర్, అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కౌలు రైతుకు జైవిక్ ఇండియా అవార్డు



**నంద్యాల బ్యూరో. జనవరి 23 .పల్లె వెలుగు** ):జిల్లాలో పెద్ద ఎత్తున ప్రక ృతి సాగు, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన బనగానపల్లి మండలం ఎనకండ్ల గ్రామానికి చెందిన సి.లతకు జైవిక్ ఇండియా అవార్డు దక్కింది జిల్లా రైతు సాధికారత సంస్థ 2024 సంవత్సరానికి ఐదవ జైవిక్ ఇండియా అవార్డ్స్ లో నామినేట్ అయినవారిలో ఉత్తమా మహిళా కౌలు రైతు వ్యాపారవేత్తగా గుర్తించి ఈనెల 22వ తేదీన బెంగళూరులో అవార్డును ప్రధానం చేశారు. అవార్డుతో పాటు 50 వేల రూపాయల నగదు బహుమతిని కూడా అందుకున్నారు. సంబంధిత బహుమతి మొత్తాన్ని ప్రక ృతి వ్యవసాయం కోసం వినియోగిస్తామని మహిళా కౌలు రైతు సి.లత తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి ప్రక ృతి వ్యవసాయం చేస్తున్నానని ఆమె తెలిపారు. ఒకటిన్నర ఎకరాలో %ూ% గ్రేడ్ వరి, అర్ధ ఎకరాలో కూరగాయల పంటలు వేస్తున్నానని తెలిపారు. ఇందుకు సంబంధించిన జైవిక్ అవార్డు సర్టిఫికెట్ ను గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా అందుకున్నారు.

## రైతులు పశుపోషణపై అవగాహన కలిగి ఉండాలి

**పశువైద్యాధికారులు లేగ దూడల ప్రదర్శన**

**పాములపాడు జనవరి 23 పల్లె వెలుగు** రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా లింగాల గ్రామంలో పసుపు పోసినపై రైతులకు అవగాహన కల్పించిన వైద్యాధికారులు గురువారం సర్పంచ్ ఆధ్వర్యంలో దూడల ర్యాలీ మరియు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించాము ముఖ్య అతిథిగా లింగాల సర్పంచ్ మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు రైతులు శిబిరంలోని మందులను వినియోగించుకోవాలని కోరారు ఉప సంచాలకులు డాక్టర్ రాజశేఖర్ శాస్త్రీయంగా దూడల పెంపకం, నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత గురించి రైతులకు సూచించారు. నంద్యాల ఉప సంచాలకులు శ్రీనివాసరావు పశు ఆరోగ్య సిబిరాల గురించి వివరించి రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ ఇంకా వెటర్నరీ డాక్టర్ ఎ.అనిల్ జనం, సిబ్బంది, రైతులు రామచంద్రుడు, శివ తధితరులు పాల్గొన్నారు.



## నిలువు నీడ కరువు అనే కథనానికి అధికారుల స్పందన.

**ఆర్ఎంబి రోడ్డు పై ఇరువైపులా ఉన్న వ్యాపార తొలగించాలి.**
**నిలువు నీడ కరువు అనే కథనానికి స్పందించిన అధికారులు ,**
**పాములపాడు మండలం బస్టాండ్ ఆవరణంలో ఉండే తోపుడు బండ్లు, బంకులు తొలగించాలి**
**హొటల్, ఇతర వ్యాపార అంగడిలకు నోటీసులు జారీచేసిన పంచాయతీ కార్యదర్శి నాగశేషులు**



**పాములపాడు ,జనవరి 23 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో షెల్టర్ లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రజా ప్రతిభ దినపత్రిక నిలువు నీడ కరువు మన కథనాన్ని ప్రచురించింది. అయితే అధికారులు ప్రజా ప్రతిభ దినపత్రికలో నిలువు నీడ కరువు అనే కథనానికి అధికారులు స్పందించారు. మండలంలో చాలా సంవత్సరాలుగా ఆర్ అండ్ బి రోడ్లపై అక్రమంగా వేసుకున్న దుకాణాల వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారంది. వాటి వల్ల ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతుంది. వీటిపై స్పందించిన మండల పరిషత్ అధికారి ఎన్.చంద్రశేఖర స్పందించి , పాములపాడు గ్రామపంచాయతీ పరిధిలోని, (కే.జీ.రోడ్డు) కర్నూలు- గుంటూరు కు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయం వారికి, తోపుడుబండ్లవాళ్లకు, బంకులు కలిసి వాళ్లకు గ్రామపంచాయతీ కార్యదర్శి పి.నాగశేషులు వెంటనే తొలగించాలని నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ సందరరేగా పాములపాడు పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎక్కడా లేనీ విధంగా ట్రాఫిక్ సమస్యతో మండల కేంద్రమైన పాములపాడులో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక కేజీ రోడ్డు కు ఇరువైపులా బస్టాండ్ ఏరియా, మెయిన్ రోడ్డుపై ఉన్న వ్యాపార షాపులు, తోపుడుబండ్లు, చికెన్ సెంటర్లు, పంచర్ కొట్లు, వెల్డింగ్ షాపులు, హొటల్ లు, ఇతర షాపులు పోటాపోటీగా రోడ్డును ఆక్రమించడం జరిగిందని, దీని కార్యదంగా ప్రతిరోజు చాలాసార్లు ట్రాఫిక్ జామ్ అవుతున్నదన్నారు. కనుక దీనికి సంబంధించి అందరూ వారి యొక్క స్థలంలో కేటాయించిన, వారి యొక్క పరిధిలో ఉండవలెనని నోటీసుల ద్వారా తెలియజేయడమైనది అన్నారు. ప్రభుత్వ రోడ్డును ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు. వారు స్వఛరేదంగా తొలగించకపోతే, ప్రభుత్వ అధికారులు మరియు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



## ఘనంగానారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**పాములపాడు జనవరి 23 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పాములపాడు లో తెలుగు యువత అధ్యక్షుడు ఇకమల్ల మధు క ృష? అధ్యర్యం లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు పాములపాడు గ్రామంలో తెలుగు యువత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు కార్యక్రమం లో తెలుగు యువత అధ్యక్షుడు మాట్లాడుతూ నారా లోకేష్ గారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తెలుగు ప్రజల భవిష్యత్తు యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

అగ్నిలోకాలందే బంగారం తన స్వఛతేను నిరూపించుకోదు అలాగే శిల్పి చేతిలో దెబ్బలు తగిలిన తర్వాతే రాతి కూడా విగ్రహంగా మారి పూజలు అందుకోదు అదేవిధంగా స్వతహాగా తనకు ద ృఢమైన సంకల్పాంతో ఉక్కుమనిషిలా మారి యావత్ తెలుగు ప్రజల చేత కీర్తించ పడుతున్నటువంటి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి మనవడిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూర ద ృష్టికి మరియు చాతుర్యానికి వారసుడిగా వెలుగొందుతున్నటువంటి శ్రీ నారా లోకేష్ గారికి ఆ భగవంతుడు ఎల్లవేళలా తోడుంటూ అడుగడుగున విజయాన్ని ప్రసాదించాలంటూ ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు, కోరారు

,కార్యక్రమం లో మైనార్టీ నాయకులు ఉస్మాన్ భాషా,రమణ,శివ,మహేశ్వర వు, కాశి,వినోద్, అబూ,షాహిద్, రుద్రవరం రామక ృష?, చాపల భాషా శ్రీధర్, అహ్మద్ రసులు,శంకర్,పాల్గొన్నారు

## భూ సేకరణ నష్టపరిహార పెంపును పరిశీలిస్తాం

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు** జాతీయ రహదారి 340 సి ప్యాకేజీ కింద పెండింగ్ లో ఉన్న నష్టపరిహార పెంపును పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు విషయంపై జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్ తో కలిసి సమీక్షించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి ప్యాకేజీ కింద జూపాడుబంగ్లా మండలం మండ్లేమ్ గ్రామానికి సంబంధించి 20.26 ఎకరాలలో 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ లకు సంబంధించిన నష్టపరిహార పెంపు అంశంపై పరిశీలిస్తామన్నారు. జాతీయ రహదారులు, భూ సేకరణ అధికారులు, సంబంధిత రైతులు వివరించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిర?యం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కోల్పోయిన స్ట్రక్చర్లు, దెబ్బతిన్న పంటలు, కమర్షియల్ పంటలు తదితరాలన్నీ సంబంధిత తాసిల్దార్ నుండి నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములకు రిజిస్ట్రేషన్, మార్కెట్ ధరలను తీసుకొని ధరలను నిర్ధారిస్తామన్నారు. ఈ క్రమంలోనే భాగంగా 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు కూడ నిశితంగా పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్హెచ్ తాసిల్దారులు ఆల్రాడే, సువర?, ఎన్ హెచ్ అధికారులు, బాధిత రైతులు పాల్గొన్నారు.




## బేతంచెర్ల పట్టణంలో కరెంట్ నిలిపివేత

**విద్యుత్ శాఖ ఏ డి మధుసూదన్ రెడ్డి.**



**బేతంచెర్ల జనవరి 23 పల్లె వెలుగు** ప్రముఖ వ్యాపార కేంద్రంలో ఒకటైన బేతంచెర్ల పట్టణం నందు కరెంట్ స్థంబాల మరమ్మత్తులు జరుగుతున్నందు వల్ల శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు కరెంట్ సప్లై నిలిపివేయడం జరుగుతుందని సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,విద్యుత్ శాఖ ఏడి మధుసూదన్ రెడ్డి మరియు టౌన్ ఏ ఈ పుల్లయ్య గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. కావున పట్టణంలోని సిద్ధప్ప గుడి, డ్రైవర్స్ కాలనీ మరియు పూదోటమఠం ప్రాంతాల ప్రజలు,ఫ్యాక్టరీల యజమానులు, విద్యుత్ వినియోగదారులు సహకరించ వలెనని తెలియజేశారు.

# ఆత్మకూరు పురపాలక సంఘం నందు సర్వీసు ప్రొవైడర్లకు ఉపాధి అవకాశాలు




**ఆత్మకూరు జనవరి23 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణనందు పేదరిక నిర్మూలన సంస్థప్రొవైడర్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక మునిసిపల్ ఆఫీస్ నందు గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియా మారాఫ్ గారి ఆద్వర్యం లో మెప్మా కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భే గా ఆయన మాట్లా డుతూ... పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో నివశిస్తున్న మెన్ %డ% ఉమెన్ బిటిసియన్, ప్లంబింగ్, కార్పెంటరీ, ఎలక్ట్రి కల్ వర్క్స్, ఏసీ మెకానిక్స్, రిఫ్రిజిరేటర్ రిపేరు, వాటర్ ప్యూరిఫయర్ సర్వీస్, గీజర్ రిపేర్, వాషింగ్ మిషన్ సర్వీస్, టీవీ రిపేరు తదితర వ ృత్తి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందించడమే గాకుండా వారికి జీవనోపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరు మున్సిపాల్ చైర్మన్. డాక్టర్ మా రుఫ్ ఆసియా మాట్లాడుతూ పట్టణంలో మెప్మా కార్యాలయంలో ట్రయాంగిల్ సంస్థ ద్వారా వివిధ రకాల సేవల్ని పురుషులు, స్త్రీలు ఈ అవకాశాలను వినియోగించుకోనీ జీవనోపాదులు పెంచుకొని, ఆదాయ అభివ ృద్ధి మార్గాలు పెంచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఆసక్తి కలిగిన వారు ఆత్మకూరు పట్టణవాసులు ఈ నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ వెంకటేశ్వర్లు, సి. ఓ. సుబ్బయ్య మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన

**ఎస్ఐ కేశవ**



**కొత్తపల్లి: జనవరి 23 పల్లె వెలుగు** ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కేశవ సూచించారు మండలంలోని దుద్యాల ప్రభుత్వ పాఠశాల నందు ఉన్నతాధికారుల ఉత్తరుల మేరకు ప్రధానోపాధ్యాయుడు క ృష?మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ వాహనాల చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వాటిని పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు అని ఎస్ఐ కేశవ సూచించారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు చిన్నపిల్లలు, వయసు లేని వారు వాహనాలను నడపకూడరాదని సూచించారు కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా నేతాజీ జయంతి






**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు** :బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన నేతాజీ జయంతి

నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలల గురువారము నేతాజీ జయంతిని ఘనంగా జరుపుకోవడము జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత ముఖ్య అతిధులుగా వచ్చి మాట్లాడుతూ ప్రముఖ భారతీ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జరుపుకునే జాతీయ కార్యక్రమం. ఇది ఏటా జనవరి 23న జరుపుకుంటారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. అతను ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్) అధిపతి. ఈయన 1879 లో జనవరి 23న ఒడిశాలోని కటక్ లో జానకీనాద్, ప్రభావతీ బోస్ లకు నేతాజీగా గుర్తింపు పొందిన సుభాష్ చంద్రబోస్ జన్మించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ కొని హెూమ్ గార్డ్ యశ్వంత్ మృతి

## మంగళాపురంలో తీవ్ర విషాదం



**మచిలీపట్నం చీఫ్ బ్యూరో జనవరి 23 పల్లె వెలుగు** మచిలీపట్నం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహించుకుని స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని హెూంగార్డ్ మ ృతి చెందిన సంఘటన ఘంటసాల మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల అందించిన వివరాల మేరకు చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన గౌరిపర్తి యశ్వంత్ (20) సుమారు నెలరోజుల క్రితం హెూంగార్డుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందాడు.

మచిలీపట్నం హెడ్ క్వార్టర్స్ లో ఉద్యోగం చేస్తున్న యశ్వంత్ గురువారం ఉదయం స్వగ్రామమైన మంగళాపురం వస్తుండగా ఘంటసాల మండలం ఎండకుదురు శివారు జీలగలగండి సమీపంలోని దెయ్యపు కాలువ వద్ద జాతీయ రహదారి పై గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయమైంది. అక్కడ స్థానికులు గుర్తించి 108 వాహనం ద్వారా మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ వెళ్లాలని సూచించగా విజయవాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు యశ్వంత్ అప్పటికే మ ృతి చెందినట్లు తెలిపారు. హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న యశ్వంత్ తండ్రి శ్రీనివాసరావు ఏడాది క్రితం గుండెపోటుతో మరణించగా ఆ ఉద్యోగాన్ని కారుణ్య నియామకం కింద కుమారుడైన యశ్వంత్ ఇచ్చారు. కుటుంబాన్ని పోషిస్తున్న భర్త చనిపోవడంతో ఉద్యోగం పొందిన కుమారుడు కుటుంబానికి అండగా ఉంటుండగా రోడ్డు ప్రమాదంతో ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోవడంతో తల్లి, అతని సోదరీలు ఏడుస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. యశ్వంత్ తల్లి నాగ కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘంటసాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ పద్మారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాలలోని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23,పల్లె వెలుగు** గ్రామాలలోని మహిళలను పూర్తిగా అక్షరాష్యులుగా తీయిర్చిడిద్దడమే ద ృఢ సంకల్పం తో ప్రభుత్వం ముందడుగు వేసిందని హెచ్ డి యాంకర్ పర్సన్ పుణ్యవతి తెలిపారు. జిల్లా కలెక్టర్, వయోజన విద్యా ఉపసంచలకులు, డి ఆర్ డి ఎ వెలుగు పిడి ల ఆదేశాల మేరకు గురువారం ఆళ్లగడ్డ మండలం హెడ్ క్వార్టర్ లోని స్థానిక పొదుపు భవనం లో ఉల్లాస్ వయోజన విద్యా అక్షరాస్యత ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భేగా హెచ్ డి యాంకర్ పర్సన్ పుణ్యవతి, చైర్మన్ ఎం పి డి ఒ మహబూబ్ ఖాన్, ఎం ఇ ఒ, ఐ సి డి ఎస్ సూపరవైజర్, ఎ ఒ లు ఆర్థిక అక్షరాస్యత, ఫైనాన్సియల్ అక్షరాస్యత గురించి వివరించారు. ప్రతి గ్రామం లో నిరక్షరాశులుగా ఉన్న మహిళలు సాయంత్రం సమయంలో 2 గంటల సేపు అక్షరాలు నేర్చుకొని, పూర్తిగా ప్రయోజకులు కావాలని కోరారు. అనంతరం గ్రామాల నుండి వచ్చిన వాలాంటరీ టీచర్ లకు మహిళా అక్షరాస్యత పైన శిక్షణా పలు అంశాల పై ట్రైనింగ్ యిచ్చారు. ఈ కార్యక్రమం లో 60 మంది వాలంటీర్ టీచర్స్, ఎపిఎమ్, సిసి ఎస్, అకౌంటెంట్, ఎం ఎం ఎస్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే కింద అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి,.. సిపిఎం



**ఆత్మకూరు జనవరి 23 పల్లె వెలుగు** కర్నూలు – గుంటూరు నేషనల్ హైవే పై ఆత్మకూరు పట్టణ శివారులో సిపిఎం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రజల ధర్నా నిర్వహించారు. ఆత్మకూరుమండలం ముష్టపల్లి, సిద్దపల్లి, పెద్దనంతపురం, డైరీ కంప్లెక్స్ గ్రామాలకు హైవే పై అండర్ పాస్ ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఆధ్యక్షులు ఏసు రత్నండిమాండ్ చేశారు. వంద సంవత్సరాల క్రితం నుంచి ఆత్మకూరు పట్టణానికి రాకపోకలు చేస్తున్న నాలుగు గ్రామాల ప్రజలు నేషనల్ హైవే వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యానికి ఆత్మకూరు రావాలంటే నాలుగు కిలోమీటర్లు దూరం దాటి రావాలని నేషనల్ హైవే పై అండర్ పాస్ నిర్మిస్తే నాలుగు గ్రామాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు.

డీఎస్పీ రామాంజి నాయక్ చొరవతో ధర్నా ను ముగించారు. పది రోజుల్లో అండర్ పాస్ నిర్మించక పోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఏసురత్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు గంగాధర్ రెడ్డి, శివారెడ్డి, మహేష్, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు,




# ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతిరత్నకుమారికి బెస్ట్ అవార్డు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి బెస్ట్ ఎలక్ట్రోల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపికయ్యారు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భేగా ఆమెకు ఈనెల 25న అవార్డును అందజేయనున్నారు 2024 సంవత్సరానికి గాను ఆళ్లగడ్డ తాసిల్దార్ ఎంపికయ్యారు ఈ మేరకు ఎన్నికల సంఘం ప్రకటించింది



# ఉల్లాస్ కార్యక్రమం పై వాలంటరీలకు ఒకరోజు శిక్షణ

**జూపాడుబంగ్లా జనవరి 23 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని పొదుపు భవన్ లో ఏపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం వాలంటీర్లకు ఒక్క రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో డి గోపిక ృష? హాజరయ్యారు.

ఈ సందఠరేగా ఎంపీడీవో గోపిక ృష? మాట్లాడుతూ నవ భారత్ సాక్షరత కార్యక్రమం (ఉల్లాస్)

జాతీయ విద్యా విధానం 2020 యొక్క సిఫార్సుల ప్రకారం, భారత ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని ప్రారంభించింది అన్నారు. దీనిని ఐదేళ్ల పాటు, 2022 నుండి ప్రారంభించారు- 2027 ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలందరినీ సాధికారత కల్పించడం, స్వయంగా చదువుకునే అవకాశం, దేశ వ ృద్ధికి తోడ్పడేలా చేయడం. చదవడం, రాయడం మరియు సంఖ్యా నైపుణ్యాలను పొందేందుకు జీవితకాల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ క్లిష్టమైన జీవిత నైపుణ్యాల అవగాహనతో వారిని మెరుగుపరచడానికి కూడా అనుమతిస్తుంది. ఈ పథకం స్వఛరేదంగా, సామాజిక బాధ్యత మరియు కర్తవ్యబోధ లేదా కర్తవ్యబోధను ప్రోత్సహించడం ద్వారా అమలు చేయబడుతుందన్నారు. దీక్షా పోర్టల్‌లో అందరికీ విద్యపై ప్రాంతీయ భాషల్లోని కంటెంట్‌ను అలాగే ఉల్లాస్ మొబైల్ యాప్ ద్వారా యాక్సెస్ చేయమని ప్రోత్సహిస్తారు. ఈశిక్షణ కు ట్రైనింగ్ ఇవ్వడానికి సాక్షారాభరత్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు హాజరై ఉల్లాస్ ప్రోగ్రామ్ యొక్క విశిష్టతను కింది విదంగా వివరించడం జరిగింది.



ఉల్లాస్ విద్య మరియు వ్యక్తిగత ఎదుగుదలకు మార్గాన్ని ప్రకాశింపజేస్తూ, ఆశాకిరణంగా పని చేస్తూనే ఉన్నారు. పాఠ్యప్రణాళిక, కాబట్టి, అభ్యాసకుల సామాజిక-సాంస్క ృతిక-ఆర్థిక సందరాన్నీ ద ృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. ఇది వారిలో ఎక్కువ అనుబంధాన్ని మరియు గర్వాన్ని కలిగిస్తుంది. దీనితో పాటు, ఈ పథకం సర్టిఫికెట్ల ద్వారా అభ్యాసకులు మరియు వాలంటీర్ ఉపాధ్యాయుల ప్రయత్నాలను గుర్తిస్తుంది. జీవితంలో ముందుకు సాగడానికి వారిని ప్రేరేపిస్తుంది అన్నారు.

ఏపీఎం అంబమ్మ కార్యక్రమం ను గూర్చి మాట్లాడుతు ఈ పథకం అక్షరాస్యత కార్యక్రమం కంటే చాలా ఎక్కువ ఇది ఒక ఉద్యమం, ఉజ్వల భవిష్యత్తు మరియు సాధికారత కలిగిన పౌరుల వైపు డ్రైవ్. అక్షరాస్యత అనేది ప్రాథమిక మానవ హక్కు అని విశ్వసిస్తుంది మరియు ఈ హక్కును అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు క ృషి చేస్తుందన్నారు. చదివిన ప్రతి పదం, లెక్కించబడిన ప్రతి సంఖ్య మరియు అర్థం చేసుకున్న ప్రతి ఆలోచన వారిని వారి కలలకు ఒక అడుగు దగ్గరగా తీసుకువస్తుంది. భవిష్యత్తులో కూడా దీన్ని కొనసాగిస్తుంది అని ఏపీఎం అంబమ్మ వివరిస్తూ ఈ రోజు నుండే ఈ ఉల్లాస్ కేంద్రాలు ప్రారంభించాలని, స్వచ్ఛాందంగా వాలంటీర్స్ కు కేటాయించిన 20 మందికి విద్యదానం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వివో ఏలు, వాలంటీర్స్, అంగన్వాడీ, సూపెర్వైజర్స్, పాల్గొన్నారు.

## ఆలమూరులో ఘనంగా నరసింహ స్వామి పార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 23 పల్లె వెలుగు** మండలంలోని ఆలమూరు గ్రామంలో అహెూబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామం నుంచి స్వామి వారి ఉత్సవ పల్లకి ఆలమూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఉత్సవ పల్లకి స్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. గ్రామంలోని ఎంపిక చేసిన తెలుపులపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందఠరేగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## మహానందిలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మహానంది జనవరి 23 పల్లె వెలుగు** మహానందిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాశం వెంకటరాజు,సి.వి సుదర్శన్ రెడ్డి,ఉమాదేవి,పద్మజా,లక్ష్మీనారాయణ యాదవ్,బికె స్వామి రెడ్డి,భూపతి క ృష?మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం. జనవరి 23 . పల్లె వెలుగు** శ్రీశైలం లో ఘనంగా సాంస్క ృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీనివాసా భజన బ ృందం, విజయవాడ వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు జరుగుతోంది.ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివశివ శంకరా, శంభో హరహర మహాదేవ, లింగాష్టకం, శ్రీశైలవాస, పార్వతి నాథుడా, శ్రీగిరి మల్లయ్య, పాతాళగంగమ్మ, కైలాసవాసుని, ఎవరికీ ఎవరయ్య ఈశ్వరా, ఈశా మహేశా, కైలాసగిరివాసా మొదలైన పలు భక్తిగీతాలను, భజనకీర్తనలను పత్తి ప్రమీలారాణి, వీరయ్య, శివశంకర్, విజయలక్ష్మి, రాధ, ఉష, మల్లేశ్వరి, పార్వతి తదితరులు ఆలాపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మార్చి చివరినాటికి పక్కా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**రుద్రవరం ప్రతినిధి జనవరి 23 పల్లె వెలుగు** మార్చి చివరినాటికి పక్కా గ ృహాల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి, హౌసింగ్ ఏఈ నాగరాజు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది, ఇంజనీర్ అసిస్టెంట్లు లతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ 90 రోజుల ప్రణాళికలో భాగంగా మంజూరైన 62 పక్కా గ ృహ నిర్మాణాలు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. అన్ని పథకాల కింద మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న పక్కా గ ృహాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేయించాలన్నారు. అలాగే గ్రామీణ పథకం కింద మంజూరైన గ ృహాలు కూడా నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. వీటన్నిటికీ బిల్లు కొరత లేదని నిర్మాణం పూర్తి చేసుకున్న వెంటనే వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధి ఏపీఓ ప్రతాప్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు ఆనందు, ప్రసాద్ ఆయా గ్రామాల ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ జయప్రదం చేయాలంటూ ఎమ్మార్పీఎస్ భారీ ఎత్తున ర్యాలీ.



**నందికొట్కూర్ జనవరి23 పల్లె వెలుగు** ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వాలు అమలు చేయాలంటూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కెవి రమణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు పట్టణంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమ జయప్రదం కై మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే.వి.రమణ మాదిగ, జిల్లా నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజు మాదిగ, కౌన్సిలర్ చిన్న రాజు ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందఠరేగా మాదిగల ఆత్మగౌరవైన డప్పు నినాదంతో డప్పుల దరువుతో వాయిద్యాలు చేసుకుంటూ పట్టణంలో ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. అనంతరం రాయల్ ఫంక్షన్ హాల్ నందు సమావేశమై ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు బి గొంతులు కార్యక్రమం జయప్రదం పై సమాలోచనలు చేశారు. అనంతరం మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు గ్రామ గ్రామానా కమిటీలను పునర్ నిర్మిస్తూ ఉద్యమాన్ని ఉధ ృతం చేయడానికి సిద్ధంగా ఉండాలని వారు సమావేశంలో నిర?యించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మిడ్తూర్ మండల అధ్యక్షులు బ్యాండ్ వెంకటేశ్వర్లు ( వీపనగండ్ల) ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్, యేసు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు రాము, మరియు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రూ,25 వేల ఆర్థిక సహాయం చేసి మరోసారి మానవత్వం చాటిన మంత్రి కొలుసు పార్థసారధి.

### తెలుగుదేశం సీనియర్ కార్యకర్త టి కొట్టు సత్యంకు ఘనంగా నివాళులు అర్పించి గౌరవించిన మంత్రి కొలుసు పార్థసారధి..

**నూజివీడు చీఫ్ బ్యూరో:జనవరి:23పల్లె వెలుగు** నూజివీడు పట్టణం గాంధీ నగర్ లో నివసిస్తున్న సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త టి కొట్టు సత్యం కుటుంబాన్ని పరామర్శించి చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. మంత్రి సత్యం కుటుంబ సభ్యులకు రూ,25 వేలు తమ సొంత నగదును సత్యం కుటుంబ సభ్యులకు అందజేసిన మంత్రి ఓదార్చి సత్యం కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.నగరానికి చెందిన సత్యం గత 40 సంవత్సరాల నుండి పార్టీకి ఎన్నో ఎనలేని సేవలు చేశారని పార్టీకి ఎంతో విధేయులుగా ఉండి పార్టీకి నిబద్దతో పని చేసేవాడని ఇలాంటి కుటుంబాలను పార్టీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కుటుంబానికి మంత్రి భరోసా ఇచ్చారు, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకొంటుందని ధైర్యము చెప్పిన మంత్రి. తదనంతరం కుటుంబ సభ్యులను అందరిని పేరు పేరున పలకరించి ఓదార్చిన మంత్రి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని సంక్షేమం అభివ ృద్ధికి తోడ్పడుతుందన్నారు.సత్యం కుటుంబ సభ్యులకు ఏ అవసరం వచ్చిన అన్ని విధాలుగా ప్రభుత్వం తరపున అదుకుంటానని భరోసా ఇచ్చిన మంత్రి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## చైతన్య స్కూల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి వేడుకలు

**రుద్రవరం ప్రతినిధి జనవరి 23 పల్లె వెలుగు** గురువారం నాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ జబ్బార్ మరియు హెడ్మాస్టర్ వరప్రసాద్ మరియు ఉపాధ్యాయుల ఆద్వర్యంలో చంద్రబోస్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కరస్పాండెంట్ జబ్బర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక స్వాతంత్ర సమరయోధుడని దేశం కోసం పోరాటం చేసిన నాయకులలో గొప్ప నాయకుడని కొనియాడారు. హెడ్మాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ గారి యొక్క జీవిత చరిత్రను చక్కగా వివరించి, దేశ స్వాతంత్ర సాధించడానికి సాయుధ బలగాల అవసరం తప్పనిసరి అని సుభాష్ చంద్రబోస్ గారు సాయుధ బలగాలను ఏర్పాటు చేసి తన యొక్క సివిల్స్ సర్వీసెస్ ఉద్యోగాన్ని రాజీనామా చేసి భారత దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళ, సునంద, విజయ, మహాలక్ష్మి, విజయలక్ష్మి, మధు భారతి, మౌనిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతుల పంట పొలాలకు రహదారులు ఏర్పాటు చేయాలని హైవే రోడ్డు పై రాస్తారోకో.





**నందికొట్కూరు జనవరి 23 పల్లె వెలుగు** )నందికొట్కూరు పట్టణంలోని నందికొట్కూరు పొలిమేర వీపన గండ్ల గ్రామ పొలిమేర లోని పంట పొలాలకు రహదారులు లేనందున రైతులు తీవ్రంగా నష్టపోతు ఉన్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతులు హైవే రోడ్డు నందు రాస్తారోకో నిర్వహించి నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నరసింహులు మాట్లాడుతూ హైవేకు లింకు రోడ్స్ లేనందున రైతులు పండించిన వేల ఎకరాల పంటలను వారి నివాసానికి చేర్చుకోవాలంటే తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.హైవే రోడ్డు నుంచి రైతులకు రహదారులు ఏర్పాటు చేయాలని గతంలో రైతులు అనేకసార్లు ఆందోళన చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయిన హైవే కాంట్రాక్టర్ అయినా పిఎస్కే కంపెనీ యాజమాన్యాన్ని ద ృష్టి తీసుకుపోయిన నేటికీ రహదారులు ఏర్పాటు చెయ్యలేదని ఆరోపించారు.పైగా రహదారులు నిర్మాణం చేయనందువలన రైతులు తీవ్రమైన బాధలకు గురవుతున్న రైతుల పట్ల ఏమాత్రం కనికరం చూపకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కొరకు నందికొట్కూరు పొలిమేరలో దాదాపు ఎకరం రెండు కోట్ల 50 లక్షల రూపాయలు విలువగల భూములను కోనేరు రంగారావు గారి సిఫారసుల మేరకు నష్ట పరిహారం చెల్లించకుండా హైవే రోడ్ల నిర్మాణం కోసం రైతులకు కేవలం ఎకరం 14 లక్షల 6000 వేలు రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మరోపక్క రోడ్డు నిర్మాణం కొరకు ఎటువంటి మైనింగ్ పర్మిషన్ లేకుండా రైతులకు ఆర కొరగా డబ్బులు ఇచ్చి వ్యవసాయ పంట పొలాలను ధ్వంసం చేసి మట్టిని తరలించడం జరిగిందన్నారు .ఇంత త్యాగానికి సిద్ధపడిన రైతాంగానికి రహదారులు నిర్మించకపోవడం చాలా బాధాకరమన్నారు.కావున రైతుల రైతుల పంటలను తమ నివాసానికి పోయే విధంగా రైతులకు రహదారులు ఏర్పాటు కోసం నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి .మరియు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య జోక్యం చేసుకొని రహదారుల నిర్మాణం కొరకు వారు క ృషి చేయాలని కోరారు.రైతులకు సంఘీభావంగా ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు పి మజీద్ మియా . ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం గోపాల్ మాట్లాడుతూ రైతుల పంట పొలాలకు రహదారులు నిర్మించి వారి సమస్యను పరిష్కరించాలి. లేనియెడల భవిష్యత్తులో రైతాంగాన్ని కూడగట్టి పి ఎస్ కే కంపెనీ వెహికల్స్ రోడ్లమీద తిరగకుండా అనేక పోరాటాలకు వెనకాడబోమని పిఎస్కే కంపెనీ యజమానానికి హైవే అథారిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు చామంతి భాస్కర్. లోకేశ్వర్ రెడ్డి .మురళీమోహన్ రెడ్డి .సురేంద్ర రెడ్డి చంద్రశేఖర్ గౌడ్. పుల్లారెడ్డి .రామక ృష? గౌడ్ .రఘు స్వామి రెడ్డి తదితరులు రైతులు పాల్గొన్నారు

## రోడ్లకు , కాలువలకు , పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 .పల్లె వెలుగు** ):నంద్యాల టౌన్ లో 17వ వార్డు విశ్వనగర్,18 వ వార్డు ఎన్జీవోస్ కాలనీ, 19వ వార్డు పొన్నపురం కాలనీ, 21 వ వార్డు నూనెపల్లి, 32వ వార్డు క్రాంతి నగర్, 22 వ వార్డు రైతు నగర్,33 వ వార్డు జ్ఞానాపురం, 42 వ వార్డు పెద్ద బండ, 08 వ వార్డు ఉప్పరపేటలో నూతన సీసీ రోడ్లకు , డ్రైనేజీ కాలువలకు , మున్సిపాలిటీ వాటర్ పైప్ లైన్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేసి ప్రారంభించారు .ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివ ృద్ధిపై ద ృష్టి పెట్టిందన్నారు గత వైసిపి ప్రభుత్వం లో రోడ్లు కాలువలు మంచినీటి వసతి లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు . ఆ సమస్యలను గమనించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు . ఇచ్చిన హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ని నవ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే దిశలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను , కాల్వలను , మున్సిపాలిటీ పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగానే నంద్యాలలో పలు వార్డులలో అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మరియు టిడిపి వార్డు ఇంచార్జ్ లు , టిడిపి వార్డు అధ్యక్షులు , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# యువత లక్ష్యసాధనలో నేతాజీ మార్గదర్శకుడు



### -డాక్టర్ గెలివి సహదేవుడు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 .పల్లె వెలుగు** ): నంద్యాల శ్రీ రామక ృష? అటానమస్ డిగ్రీ కళాశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవము ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నంద్యాల పట్టణ ప్రముఖ వైద్యులు సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమమునకు కళాశాల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా పెద్దలు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల, పుష్పాలు సమర్పించారు.ఈ సందరరేగా డాక్టర్ గెలివీ సహదేవుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్. సింగపూర్ లో జపాన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆజాద్ హింద్ సంస్థను దాదాపు 40 వేల సైన్యముతో ఏర్పాటు చేశారు. అందరి చేత నేతాజీ గా పిలువబడ్డాడు. దేశ స్వాతంత్రానికి గాంధీజీ జవహర్లాల్ నెహ్రూ అనుసరించే అహింసా సిద్ధాంతం కంటే ఆయుధ, సాయుధ పోరాటం తోటే స్వాతంత్రం సిద్ధిస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్.మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నేను స్వాతంత్రాన్ని నీకు ఇస్తాను అని పలికిన వ్యక్తి. చాలా సందరాలేలో గాంధీజీ జవహర్ లాల్ నెహ్రూ సిద్ధాంతాలతో విభేదించిన దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు తపన చెందిన వ్యక్తి. నేటి యువత విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వంటి వారిని ఆదర్శం గా తీసుకోవాలి. దేశ స్వాతంత్రం కోసం జైలుకు వెళ్లొచ్చిన మహనీయుడు అపారమైన తెలివితేటలతో సివిల్ పరీక్షలలో ఉత్తీర?త సాధించి ఉన్నత పదవి పొందిన దేశ స్వాతంత్రం కోసం పదవిని త ృణప్రాయంగా భావించి త్యాగం చేసిన గొప్ప వ్యక్తి. భారతదేశంలో సైన్యం యొక్క ప్రాధాన్యాన్ని తెలియజేసిన వ్యక్తి నేతాజీ అని అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో అనేకమైన మార్పులు చేర్పులు జరిగాయని విద్యా సంస్కరణలో భాగంగా ఇలాంటి వ్యక్తుల కార్యక్రమాలు కళాశాలలో జరగాలని అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమా లు కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వంటి వారి జీవిత చరిత్రలను గ్రంథాలయాలకు వెళ్లి చదవాలని దానివల్ల కొంత సూర్తే పొందుతారని స్వార్థాన్ని వీడనాడి సమాజం కోసం దేశం కోసం పాటుపడాలని దేశ సంక్షేమాన్ని అభివ ృద్ధిని కోరుకోవాలని విద్యార్థులు ఉన్నత లక్ష్యసాధనలో ఇలాంటి వారి జీవిత చరిత్రలు ప్రాధాన్యం సంతరించుకుంటాయని అన్నారు. ఇండియన్ నేషనల్ ఆర్మీ ని స్థాపించి దేశ ఐక్యత కోసం పాటుపడ్డారు భిన్నత్వంలో ఏకత్వాన్ని ఆకాంక్షించారు. విద్యార్థులు నేడు ఎంతో సమయాన్ని వ ృథా చేసుకుంటున్నారని అనవసరమైన విషయాలలో సమయాన్ని వ ృథా చేసుకుంటున్నారని కాబట్టి విద్యార్థులు దేశ సంక్షేమం కోసం సమాజాభివ ృద్ధి కోసం మంచి పనులు చేస్తూ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకుంటూ భవిష్యత్తు అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. అనేక పదవులు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండుసార్లు ఎన్నికైన పదవినీ దేశ స్వాతంత్రం కోసం, సాయుధ పోరాటం కోసం రాజీనామా చేసిన మహనీయుడని, ఇండియన్ ఫార్వర్డ్ లీడ్ ను ఏర్పాటుకు సింగపూర్ రష్యా జపాన్ వంటి అనేక దేశాలలో పర్యటనలు చేసి భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. 48 సంవత్సరాల వయసులో విమాన ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు మరణించారు కానీ ఇప్పటికి ఆయన మరణము మిస్టరీ గాని మిగిలిపోయిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితము మొత్తము దేశం స్వాతంత్ర పోరాటంతోనే సరిపోయిందని అనేకమైన అవాంతరాలు ఎదురైన తన పోరాటాన్ని తన లక్ష్యసాధనను విడిచిపెట్టలేదని భారతదేశానికి స్వాతంత్ర కాంక్ష తప్ప మరొకటి ఆలోచించలేదు అని అన్నారు. దీనికి నిదర్శనము సుభాష్ చంద్రబోస్ అని ఉన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిని కళాశాల యాజమాన్ శాలువ మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, కమల్ ఖాన్, ఆంద్రూస్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. జాతీయ గీతం ఆలాపనతో కార్యక్రమము ముగిసింది.



# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్ :ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23, పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తమ కార్యాలయం లో టిడిపి కార్యకర్తలు, భూమా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ యువ గళం కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ఏకం చేసి పార్టీ గెలుపు కోసం కష్టపడి తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకున్నారని ఆమె కొనియాడారు

## 19 వ వార్డు టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . పల్లె వెలుగు** :నంద్యాల స్థానిక 19 వ వార్డు పోన్నాపురం కాలనీలో ఇంచార్జ్ షేక్ మున్నా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడానికి కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు సమస్య వస్తే ఇంచార్జ్ షేక్ మున్నాకు తెలియజేస్తే వారు మాకు తెలియజేస్తారని మంత్రి ఫరూక్ అన్నారు . అలాగే పోన్నాపురం కాలనీ అభివ ృద్ధిపై ద ృష్టి పెడతామని గతంలో ఇక్కడ ఇళ్లను నిర్మించి ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని దీని అసలు పేరు బసవతారక్ నగర్ అని తెలిపారు . కచ్చితంగా అన్ని విధాలుగా ఇంచార్జ్ షేక్ మున్నాకు నా సహాయ సహకారాలు ఉంటాయని 19వ వార్డు ను నందనవనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 19వ వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com